స్థాపితము 1936 రిజిస్టరు నెం. ఎ92

గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి.ఎం,ఏ

సంపుటి 14 సంచిక: 336 - :: హైదరాబాద్ సోమవారం 25 - 12 - 1961 :: - 4 పేజీలు 7 నయాపైసలు

101600

ఫిబ్రవరి 12 నుండి బోధన్ కార్మికుల సమ్మె

బోధన్, డిసెంబర్ 24

నిజాం సుగర్ ఫ్యాక్టరీ మజ్దూర్ సభ సర్వసభ్య సమావేశం నిన్న జరిగి మొత్తం వర్కర్లు ఫిబ్రవరి 12 నుండి సమ్మె చేయాలని పిలుపు ఇవ్వబడింది. ఫ్యాక్టరీ, ఫారం డివిజనల్లో కలిసి మొత్తం 15 వేల మంది కార్మికులున్నారు. ఆరునెలల బోనసుగాని సూపర్ టైమ్ రేట్ పోర్టు ఫారాల పూర్తి అమలుగాని వర్కర్లుకోరుతున్నారు. ఆఫీసులు వాటాలలోని పీస్ రేట్ కార్మికులకు, కాంట్రాక్టు కార్మికులకు, సివిల్ వర్క్స్ డివిజనల్ రికార్డ్, హెడ్ ఆఫీస్, సూపర్వైజరీ విభాగాలకు వర్తించాలని కూడా కోరుతున్నారు.

గోవానుగూర్చిన ఉద్రేకం చల్లారుతున్నది

న్యూఢిల్లీ, డిసెం 24. భారత రక్షణ మంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ నేటి సాయింత్రం ఢిల్లీ చేరుకున్నారు. న్యూయార్క్‌లో గోవాపై పెరిగిన ఉద్రేకం క్రమంగా చల్లారుతున్నదనీ, మళ్ళీ గోవా సమస్య సమితి ముందుకు వచ్చే సూచనలు లేవనీ, అంగోలా వ్యవహారం చర్చ సందర్భంగా ప్రస్తావనకు రావచ్చునేగాని అ కెండా లో ఉండదనీ శ్రీ మీనన్ తెలిపారు. శ్రీ మీనన్ వెంట వెళ్ళిన విదేశాంగ వ్యవహారాల సంయుక్త కార్యదర్శి శ్రీ త్రివేదీకూడా తిరిగి వచ్చారు.

పాంజింలో బ్రహ్మాండమైన బహిరంగ సభ

పదివేలమంది హాజరైన మొదటి రాజకీయసమ్మేళనలో భారతప్రధానికి, భారతసేనకు ధన్యవాదాలు

పాంజిం, డిసెం 24

పోర్చుగీసు వలస పాలనను తొలగించడానికి గోవన్లు నిరంతరం ఒత్తిడి పరచి సహాయాన్ని కోరగా భారత ప్రభుత్వం తగు సహాయం చేసినందుకు అభినందిస్తూ పాంజిం పౌరులు నిన్న సాయంత్రం ఒక బహిరంగ సభలో భారతరక్షణ దళాలు చూపిన అపూర్వ ప్రవర్తనకు కృతజ్ఞత లందజేశారు.

ఈ బహిరంగసభకు 10 వేల మంది హాజరైనారు. పదివేలమంది హాజరైన మొట్టమొదట రాజకీయ బహిరంగ సభ గోవా చరిత్రలో ఇదే కావచ్చు. పోర్చుగీసు పాలనలో అసలు ఇలా బహిరంగ సభలు జరుపనీయ లేదు.

సభా ప్రాంగణానికి చాల ముందుగనే అనేక ప్రాంతాల నుండి ప్రజలు జాతీయ పతాకాలతో "భారత మాతాకీజై" "జవహర్లాల్ నెహ్రూకు జై", "జై హిం" అని నినాదాలు చేస్తూ ఊరేగింపులుగా సభాస్థలికి వచ్చారు. కాంపాల్ క్రికెట్ మైదానములో సభ జరిగింది." "మన ప్రధాని కి కృతజ్ఞత", "చాచా నెహ్రూ జిందాబాద్", "భారత సేన జిందాబాద్" అని వ్రాయబడిన ప్లకార్డులు కూడా ధరించారు.

వేదికమీద మహాత్మా గాంధీ చిత్రపటం అలంకరించబడింది. పోర్చుగీసు, ఇంగ్లీషు, కొంకణి, మరాఠీ భాషల్లో ఉపన్యాసాలు సాగాయి.

పౌర కమిటీ అధ్యక్షత జరిగిన యీ బహిరంగ సభకు ప్రఖ్యాత పాంజిం పౌరుడు డా॥ పెడ్రోపియో ఫారోస్ అధ్యక్షత వహించాడు.

మొదట్లో గోవా స్వాతంత్ర్య పోరాటంలో వీర మరణం పొందిన వారికి శ్రద్ధాంజలి అర్పించబడింది. నిన్నటి సమావేశంలో ప్రసంగించిన వారందరూకూడా పోర్చుగీసు పాలనలో తమ జాతీయోద్యమ కృషినిమిత్తము తైళ్ళ పాలైనవారే.

1954లో మొట్టమొదటగా సత్యాగ్రహంచేసిన గోవాజాతీయుడు అంధోని డిసొజా ప్రసంగిస్తూ నిజంగా గోవాపై దాడిజరిపిన వారెవరో ప్రపంచానికి తెలిసే ఉండగలదన్నాడు. ఇండియా చర్యను అమెరికా, బ్రిటన్‌లు విమర్శించినందుకాయన నిరసన తెలిపాడు. ప్రధానినెహ్రూ 14 సంవత్సరాలు ఓపికపట్టినప్పటికీ ఈ అమెరికా బ్రిటన్‌లు ఇండియాతో పరిష్కారానికి రావాలని పోర్చుగల్‌కు చెప్పలేకపోయాయి అని ఆతడన్నాడు. గోవా విజయానికి తోడ్పడిన సిలోన్, ఐక్య అరబ్ రిపబ్లిక్, రష్యాలకు ఆయన ధన్యవాదాలర్పించాడు. ఇప్పుడు గోవా స్వతంత్రమైంది. కాబట్టి దేశంలోని ఇతర ప్రాంతాలతోపాటు ఆర్థిక స్వాతంత్ర్యానికై ప్రయత్నించగలదని ఆంధోనీడిసొజా అన్నాడు.

గోవాకై ళ్ళలో ప్రముఖ్యుడైన శ్రీ గోపాలకామత్ పోర్చుగీసు పాలనలో సాగిన పోలీసు రాజ్యాన్ని గురించి వివరించాడు. గోవా పోలీసులు ఎవరినైనా ఎప్పుడైనా వాళ్ళ ఇష్ట ప్రకారము అరెస్టుచేసేవారనీ ఇదేమని ఎవరికీ అడిగే హక్కు ఉండేదికాదనీ ఆయన చెప్పాడు.

గోవా జాతీయోద్యమ ప్రముఖుడు శ్రీ శంకరదేశాయి ఇప్పటికి గోవస్లు తమ భవిష్యత్తును తాము తీర్చిదిద్దుకోగల స్థాయికి రాగలిగారన్నాడు.

డా॥ ఎమిడియో ఆల్ఫెన్సో, డా॥ గోవింద్ వైద్య, అబ్దుల్ కరీంఖాన్‌లు కూడా ప్రసంగించారు.

జనరల్ థాపర్ మార్మగోవా సందర్శన

భారత సేనాని జనరల్ పి. ఎన్. థాపర్ నిన్న గోవాప్రఖ్యాతహార్బర్ మార్మగోవాను సందర్శించారు. పోర్చుగీసు సైనికులు, పోర్చుగీసు పౌరులు నిర్బంధింపబడిన బారకాసులకు వెళ్ళికూడా ఆయన చూశారు. మాజీ పోర్చుగీసు గవర్నర్ జనరల్ బందీగాఉన్న భవనానికి వెళ్ళివచ్చారు. ఏర్పాట్లను గురించి ఆయన్ని ప్రశ్నించి తెలుసుకున్నారు. గోవా గవర్నర్ జనరల్ భార్యకూడా క్రిస్మస్ సందర్భంగా భర్త నిర్బంధింపబడిన భవనానికే రప్పించబడుతున్నది.

మిలిటరీ గవర్నర్ హెచ్చరిక

ఇంకా లొంగిపోకుండా పరారీలో ఉన్న శ్వేత పోర్చుగీసు సైనికులు పౌరులుకూడా డిసెంబరు 31 లోగా లొంగిపోవాలనీ అలాగే అక్రమాయుధాలు కలిగిఉన్నవారు 31 లోగా వాటిని దగ్గరి పోలీసుస్టేషన్‌లో అప్పగించాలనీ మిలిటరీ గవర్నర్ రెండు హెచ్చరిక ప్రకటనలు చేశారు. గోవా అధికారులు తమవద్ద శరణుఇవ్వబడిన పోర్చుగీసువారిని గడువులోపల అప్పగించకపోతే తీవ్రచర్యలు తీసుకోబడుతాయనీ అలాగే అక్రమాయుధాల్ని 31లోగా అప్పగిస్తే ఎట్టిచర్యాఉండదనీ మిలిటరీ గవర్నర్ ప్రకటనల్లోఉంది.

గోవా ఆర్థిక వ్యవహారాల శాఖ పోర్చుగీసు డైరెక్టర్ మేజర్ ఫెర్నాండో లోబ్రెజ్‌ను నిన్న మాజీ పోర్చుగీసు ప్రభుత్వ కార్యదర్శి డా॥ అబెల్ కొలాకో తల్లి ఇంట అరెస్టు చేశారు.

ప్రజలకు మేలు చేకూర్చగల సంస్థ కాంగ్రెసు ఒక్కటే

సిద్దిపేట సభలో ముఖ్యమంత్రి అభిభాషణ

సిద్దిపేట, డిసెం 24

లేనిపోని వాగ్దానాలుచేసి చివరకు ప్రజలకేమీ సేవచేయలేని పార్టీల మాటలకు మోసపోవద్దనీ ప్రజలకోసం పోరాడి ప్రజాసేవకై నిలిచి మేలు చేకూర్చుతున్న జాతీయ సంస్థ కాంగ్రెస్ ఒక్కటే అనీ ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య సిద్దిపేట పంచాయతీ సమితిని ప్రారంభిస్తూ అన్నారు.

ఆయన స్థానిక బాలికల ఉన్నత పాఠశాల భవనాలకు శంకుస్థాపన చేశారు కూడా.

నిరుద్యోగ నిర్మూలనకు ప్రభుత్వం అన్నివిధాలా ప్రయత్నిస్తున్నదనీ రైతులు నవీనోపకరణాలద్వారా అధికోత్పత్తి సాధించాలనీ ముఖ్యమంత్రి అన్నాడు. అధికార విశేంద్రీకరణ పథకం ప్రకారం ప్రజలు తమ అవసరాల్ని తామే నిర్వహించుకోగల స్థితిలో ఉన్నారనీ ఈ కృషిలో అధికారులు ప్రజా సేవకులవలే సహాయ సహకారాలు అందజేయగలరనీ ముఖ్యమంత్రి అన్నారు.

కాంగ్రెస్ శాసనసభాపార్టీ కార్యదర్శి శ్రీ పి. రాజేశ్వరరావు అధ్యక్షత వహించారు. సిద్దిపేటకు మంచినీటి సప్లయి పథకం సర్వేమంజూరి చేసినందుకు ఈ ప్రాంతంలో పారిశ్రామిక క్షేత్రం ఏర్పాటు చేస్తున్నందుకు సిద్దిపేట ప్రజలు ముఖ్యమంత్రికి ప్రభుత్వానికి కృతజ్ఞులై ఉన్నారన్నారు. మున్సిపల్ అధ్యక్షుడు శ్రీ మల్లారెడ్డి, పంచాయతి సమితి అధ్యక్షుడు శ్రీ కె. ఎల్లారెడ్డి, వివిధ స్థానిక ప్రతినిధులు ముఖ్యమంత్రికి పూలమాలలు వేశారు

గోవా పరిస్థితిపై పాక్ సాధింపులు

తప్పెరిదో చేతల్నిబట్టే అర్థం చేసుకోవచ్చునట

రోం, డిసెం 23

గోవాపరిస్థితిని వ్యవస్థీయోజనాలకు పాకిస్థాన్ వినియోగించుకోగలిగేదే గాని తమ పరిభుత్వ చట్టబద్ధంగా ప్రవర్తించాలన్న సిద్ధాంతం కలది కాబట్టి అలా చేయలేదని పాకిస్థాన్ ఇంధన శాఖ మంత్రి జుల్ఫికర్ అలీ భూటో నిన్న ఇక్కడ విలేఖరులకు తెలిపాడు. ఐక్యరాజ్యసమితి చార్టరుపట్ల తమకు విశ్వాసముందనీ పరదేశవ్యవహారమైనా దాని మాటలనల్ల కాక చేతలవల్ల తేలిపోగలదనీ భూటో అన్నాడు.

ఇటలీ పారిశ్రామికుల నుండి పాకిస్థాన్‌కు ఆర్థిక సహాయం అర్థించేందుకు భూటోన్ ఇక్కడికి వచ్చాడు.

గోవా సమస్యపై ప్రశ్నకు జవాబిస్తూ ఆ సమస్య పరిష్కారమయినట్లే నని దోషమెవరిదో చేతల్నిబట్టే అర్థం చేసుకోవచ్చుననీ భూటో అన్నాడు. ఈ విషయంలో పాకిస్థాన్‌ను ఇరికించడానికి ప్రయత్నాలు సాగుతున్నాయనీ, పాకిస్థాన్ మాత్రం ఏమీ ఎరగదనీ భూటో ప్రసావించాడు.

సత్యం, సహనం, నిర్భీతి

గురుదేవుని ఆదర్శత్రయం జీవితాలలో అమలుపరచాలని ప్రధాని నెహ్రూ ఉద్బోధ

శాంతినికేతన్, డిసెం 24

గురుదేవుని ఆదర్శాలయిన సత్యం, సహనం, నిర్భీతులను దైనందిన జీవితాలలో అమలు పరచాల్సిందిగా విశ్వభారతి స్నాతకోత్సవంలో ఉపన్యసిస్తూ నేడు ప్రధాని నెహ్రూ విద్యార్థులనుద్బోధించారు.

విశ్వభారతి స్నాతకోత్సవం శాంతి నికేతన అమ్రకవనంలో జరిగింది. ఈనాడు ఏయే సమస్యల మూలమేమిటో, వాటి పర్యవసానమేమిటో తెలియకయే అనేక సమస్యలు ప్రపంచం ఎదుర్కొనవలసివస్తున్నదనీ యుద్ధానికీ, శాంతికీ మధ్య ఊగులాడుతున్నదనీ, జీవిత సత్యాల్ని గురించి ఆలోచించకుంటే పరిస్థితులు చాలా అర్థరహితముగా, హాస్యాస్పదంగా ఉన్నాయనీ శ్రీ నెహ్రూ అన్నారు. ఎన్నో సమస్యల్ని ఎదుర్కొనవలసి వస్తున్న యీ తరుణంలో మనం మత, భాషా, ముఖాతత్వాల పేరుతో పెచ్చురేగే విభేదాల్ని దూరంచేసుకొని అంతా భారతీయులమని వ్యవహరించాలి అని కూడా శ్రీ నెహ్రూ హెచ్చరించారు. భారతదేశం ప్రపంచానికి యివ్వగల సందేశం ఉంది. ప్రాచీనకాలంనుండి భారతదేశం సంతరించుకున్నస్ఫూర్తిని నవీనయుగంతో సమన్వయంచేయాలి. ఇందుకు గురుదేవునిసూచనలే శరణ్యం అని కూడా శ్రీ నెహ్రూ అభిప్రాయపడినారు.

గోవా విజయాన్ని ప్రస్తావించి శ్రీ నెహ్రూ కోట్లాది ప్రజల్ని సమున్నత తేజ పరచిన ఈసంఘటన కొన్నిదేశాలలోని కొందరిని ఎలా కలవరపరుస్తున్నదో అర్థంకావటంలేదన్నారు. వారి ఆలోచనా పద్ధతిలోగాని మనపద్ధతిలోగాని లోపం ఉండాలి. కాని మన పద్ధతిలో లోపం కనిపించడంలేదు. తప్పని సరి చారిత్రిక సంఘటన ఒకటి జరిగింది అంతే. ఇది చరిత్ర ప్రగతికి నిదర్శనం. ఇతరులు వారి భౌగోళిక పరిస్థితులను బట్టి ఆలోచిస్తూండడం జరుగవచ్చు. అందువల్ల మనల్ని విమర్శించినవారిని కోపగించుకోరాదు. మన పరిస్థితుల్లో గోవా మనకు అత్యవసరమైన సమస్య. దాన్ని మనం పరిష్కరించుకున్నాం. ఇతరులేదో అంటున్నారని వారిని నిందించబూనరాదు. మన లోపాలకు మనల్ని మనమే విమర్శించుకోగలగాలి. ఇదే గురుదేవుడు నేర్పిన పాఠం అని శ్రీ నెహ్రూ తన ప్రసంగంలో తెలిపారు.

పైపై మెరుగులు కాదు జీవిత సత్యాలు. ప్రాచీన భారతం మనకు వివరించిన జీవితపు లోతుల్ని, విలువల్ని గ్రహించగలిగేట్లు వాతావరణాన్ని విశ్వభారతి కల్పించాలని శ్రీ నెహ్రూ ఆశించారు. సత్యాన్వేషణే మానవుని అంతిమ జీవన యాత్ర అని ఆయన ప్రస్తావించారు. కాని జీవిత సమస్యల్ని ఎదుర్కొంటూ సత్యమయ జీవితాన్ని గడపడము ఎలా అన్నదే గడ్డు వ్యవహారమన్నారు. మన సంప్రదాయము నేర్పిన సత్యదృష్టివల్ల సహనం, దాని వల్లనిర్భీతిలభిస్తాయి అని శ్రీ నెహ్రూ తెలిపారు.

శ్రీమతి విజయలక్ష్మి స్నాతకోపన్యాసం

నేడు స్నాతకోత్సవం విశ్వవిద్యాలయం ఆచార్యుడైన ప్రధాని నెహ్రూ అధ్యక్షతన జరిగింది. 217 మంది డిగ్రీలు స్వీకరించారు. ఉపాచార్య శ్రీ ఎస్. ఆర్. దాస్ కుశాంతకులు చదివారు.

శ్రీమతి విజయలక్ష్మి పండిట్ స్నాతకోపన్యాసమిస్తూ భారతదేశంలోని వివిధ ప్రాంతాల ప్రజలమధ్య స్నేహాభావగాహనల వంతెనల్ని నిర్మించాలని కోరారు. మీ సామర్థ్యం మీరు సంపాదించే ధనంతో కొలవబడదు. విభిన్న ప్రజల మధ్య సహకార సామరస్య వాతావరణ సృష్టివల్ల వేగముగా మారుతున్న పరిస్థితులకు అనుగుణముగా మారగలగడంవల్ల మీ సామర్థ్యం నిర్ణయం కాగలదని ఆమె విద్యార్థులకు తెలిపారు. దేశభాగ్యతల్ని తీర్చగలవారిని సృష్టించడములో ఇప్పటి విద్యా విధానము ఎంత తోడ్పడుతుందో తనకు తెలియదు గాని, యీ విద్యా విధానాన్ని మార్చడానికి పెద్ద ప్రయత్నాలు మాత్రం సాగుతున్నాయని శ్రీమతి విజయలక్ష్మి పేర్కొన్నారు. సంఘర్షణలకుకాక శాంతికి మన విజ్ఞానాన్ని వినియోగించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. దేశ పునర్నిర్మాణములో మహిళల బాధ్యతనుకూడా మహిళలు గుర్తించాలనీ, పశ్చిమ దేశాలలో మహిళలు హక్కుల్ని పోరాడి తీసుకున్నారనీ. మన దేశములో మనకు పోరాటం లేకుండానే హక్కులు లభించాయనీ ఆమె ప్రస్తావించారు. విదేశాలకు పోయి ఉన్నత విద్యలార్జించవచ్చునాని, దాని ప్రయోజనం భారత దేశానికి ఉండాలని ఆమె హెచ్చరించారు.

రాయలసీమకు పాల పొడి సప్లయి

యునిసెఫ్ దక్షిణ ప్రాంత ప్రతినిధి వివరణ

హైదరాబాద్, డిసెం 24

రాయలసీమలోని పాఠశాల విద్యార్థుల పంపిణీకై 19 లక్షల పౌన్లు పాల పొడి సప్లయికి యునిసెఫ్ అంగీకరించినట్లు యునిసెఫ్ దక్షిణ ప్రాంత ప్రతినిధి శ్రీ సి. కొండపి నేడు వెల్లడించారు. పాఠశాలలకు వెళ్లని చిన్న పిల్లలకోసం కూడా మరో 10 లక్షల పౌన్ల పాలపొడి రాయలసీమకై ఇవ్వబడగలదట.

వేడిమి మరో 2 డిగ్రీలు తగ్గితే ఢిల్లీలో నీరు గడ్డకట్టే స్థితి

ఉత్తర దేశంలో చలిగాడ్పుకు ఆగ్రా, పాట్నా, మాంఘీర్‌లలో కూడా మరణాలు

మృతుల సంఖ్య 100 కు పెరుగుదల

న్యూఢిల్లీ, డిసెంబర్ 24

ఉత్తరభారతంలో గత వారం రోజులుగా ప్రజల్ని యాతనలపాలు చేస్తున్న చలిగాడ్పు మరో రెండు రోజులుండవచ్చునని వాతావరణ శాస్త్రజ్ఞులు చెబుతున్నారు. నేడు ఢిల్లీలో ఉన్నంత తక్కువ ఉష్ణోగ్రత గత 19 సంవత్సరాలుగా ఎన్నడూ లేదనీ మరో 2 డిగ్రీలు పడిపోతే నీరు గడ్డకట్టే స్థితివస్తుందనీ తెలుపబడింది.

లక్నోకు వివిధ జిల్లాలనుండి చేరిన వార్తల ప్రకారం నేటికి చలిగాడ్పు మరణాల సంఖ్య 100 కు పెరిగినట్లు అధికారులు వెల్లడించారు.

ఈ వారంరోజుల్లో న్యూఢిల్లీలో యీ చలి బాధకు మరణించినవారి సంఖ్య 6.

పాట్నానుండి నేడందిన వార్తల ప్రకారం నేడు తెలిసిన 9 మరణాలతోపాటు యీ చలిగాడ్పు మరణముల సంఖ్య 30 కి పెరిగింది. గత రాత్రి యిద్దరు. యీ ఉదయం రోడ్డు మీద నడుస్తూనే ఒక యువకుడు పాట్నాలో చనిపోయారు. మాంఘీర్ జిల్లాలో ఆర్గురు మరణించినట్లు తెలిసింది. పాట్నాలో ఉష్ణోగ్రత 37 డిగ్రీలు (ఫారన్‌హీట్) ఉంది. ఢిల్లీలో నేటి ఉష్ణోగ్రత 34.9 ఫా మాత్రమే. ఇటీవలి వరదల్లో నిరాశ్రయులైనవారు టెంట్లలో నివసిస్తూ యీ చలిగాడ్పుకు తీవ్రంగా బాధపడుతున్నారు. ఆగ్రా జిల్లాలో గత రెండు రోజుల్లోనూ 8 మంది చనిపోయారని తెలియవచ్చింది.

లక్నో మేజస్ట్రేట్ మొత్తం 30 కేంద్రాలకు ఉచితంగా కట్టెలు సప్లయి చేయాలని జిల్లా సప్లయి అధికారుల్ని ఆదేశించారు. ఆ కట్టెలతో పేదవారు నివసించే ప్రాంతాల్లో అహోరాత్రాలు మంటలు ఉంచుతారు. పేదవారికి 500 బ్లాంకెట్లు కూడా పంచారు. లక్నోలో ఉష్ణోగ్రత 7 డిగ్రీలు సెంటిగ్రేడ్‌కు పడిపోయింది.

ఖుర్షీద్ దృష్టిలో కాశ్మీర్ ఒక గోవా!

దాని విముక్తికి యుద్ధమే శరణ్యమట!!

కరాచీ, డిసెం 24

గోవాపట్ల ఇండియా అనుసరించిన పద్ధతి ప్రకారమే కాశ్మీర్ విముక్తికి పనాటికై వారు "కాశ్మీరీయులు" యుద్ధం జరపాల్సి రాగలదని పాక్ ఆర్థిక మిత ప్రాంతాధ్యక్షుడు ఖుర్షీద్ నిన్న తన మంత్రి మండలి సమావేశంలో అన్నాడు. నెహ్రూకు ఒక సిద్ధాంతంగాని ఒక విధానంగాని లేదనీ నెహ్రూ దృష్టిలో ఐక్యరాజ్య సమితి, దాని ఛార్టరు, దాని తీర్మానాలు అన్నీ అర్థంలేనివేననీ కూడా ఖుర్షీద్ అన్నట్లు తెలుస్తున్నది. తన ప్రయోజనాలకై ఏ పద్ధతైతినా అనుసరించే నెహ్రూ కాశ్మీర్ శాంతియుత పరిష్కారానికి అంగీకరిస్తాడను కోడం వృథాఅని ఖుర్షీద్ అభిప్రాయమట.

విదేశీయుల భూములన్నీ జాతీయం

ఐక్యఅరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు గమాల్ అబ్దెల్ నాసర్ ప్రకటన

పోర్టుసయ్యద్, డిసెం 24

ఐక్యఅరబ్ రిపబ్లిక్‌లో విదేశస్తుల అధీనంలో ఉన్న భూమి నంతనూ ప్రభుత్వం స్వాధీనపరుచుకుంటుందని గత రాత్రి పోర్టు సయ్యద్ మునిసిపల్ స్టేడియంలో వేలాది ప్రజలు హాజరైన బహిరంగ సభలో హర్షధ్వానాల మధ్య అధ్యక్షుడు గమాల్ అబ్దెల్ నాసర్ ప్రకటించాడు.

ప్రభుత్వం తీసుకొనే యీ చర్య యిష్టంలేనివారు చేయగలదెల్ల దేశం విడిచి వెళ్ళిపోవడమేనని నాసర్ స్పష్టం చేశాడు. 1956 సూయజ్ వ్యవహారం తర్వాత ఫ్రెంచి, బ్రిటిష్ దళాల ఉపసంహరణకు చెందిన విజయోత్సవ సభా సందర్భంగా నాసర్ యీ ప్రకటన చేస్తూ యీనాటికి ఐక్యఅరబ్ రిపబ్లిక్‌లో గ్రీకులు, ఇటాలియన్లు తదితర విదేశీయుల అధీనంలో చాల భూమి ఉన్నదన్నాడు. చాల సంవత్సరాలుగా విదేశీయులు యు. ఏ. ఆర్. లో భూములు కొనడం నిషేధించబడి ఉన్నప్పటికీ యీ పరిస్థితి ఉన్నది. సూయజ్ వ్యవహారం ఏమ్మట బ్రిటిష్, ఫ్రెంచి పౌరుల అధీనంలో ఉన్నభూమి జాతీయం చేయబడింది.

త్వరలో ఐక్యఅరబ్ రిపబ్లిక్‌కు ఒక పార్లమెంటు రాజ్యాంగం ఏర్పాటు కాగలదనీ, వివిధ తరగతుల మధ్య వ్యత్యాసం తొలగింపునకు కృషి జరుగగలదనీ కూడా నాసర్ ప్రకటించాడు.

కమ్యూనిస్టు ఉద్యమానికి రష్యా కేంద్రం కాదట

ఇటాలియన్ కమ్యూనిస్టుపార్టీ ప్రకటన

రోం, డిసెం 24

అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమానికి అంతకూ రష్యామార్గదర్శకత్వ స్థానంలో ఉందని ప్రపంచమంతటా నమ్మబడుతున్న అంశాన్ని ఇటాలియన్ కమ్యూనిస్టుపార్టీ నిన్న నిరాకరించింది.

ఇటాలియన్ కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కమిటీ సమావేశంలో చర్చల అనంతరం కమ్యూనిస్టు ఉద్యమానికి ఏదో ఒక దేశపు పార్టీగాని ఏదో ఒక కేంద్రంగాని మార్గదర్శకంగా ఉండనే దృక్పథంనుండి తాము బయల్పడదలచినట్లు ఒక ప్రకటన విడుదలచేయబడింది. ఏ దేశపు కమ్యూనిస్టుపార్టీ ఆ దేశపు ప్రొలిటేరియట్‌కు సర్వస్వతంత్ర బాధ్యత వహించవలసి ఉంటుందని యీ ప్రకటనలో ఉంది. ఇంతమాత్రాన సమాచారంలోసంగాని సమాన సమస్యలపై పరిష్కార ప్రయత్నాల విధానాల విషయంలోగాని ఏదేశ పార్టీగాని మరోదేశం పార్టీతో సంప్రదించుకోరాదని ఎక్కడాలేదని కూడా తెలుపబడింది.

ముఖ్యమంత్రితో సాధుజీ చర్చలు

కోటగిరినుండి హైదరాబాదుకు ప్రయాణం (మా. వి)

నిజామాబాద్, డిసెం 24

మద్యనిషేధోద్యమ నాయకుడు శ్రీ సాధు సుబ్రహ్మణ్యం యీ సాయంత్రం కోటగిరినుండి హైదరాబాద్ వెళ్ళారు. రేపాయన ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్యను కలిసి చర్చిస్తారు. మద్యనిషేధ కార్యక్రమాన్ని పంచాయతీలకు అప్పగించాలని సూచించబడగలదని తెలుస్తున్నది.

నార్కెట్‌పల్లి సమితి బడ్జెట్ పద్దులు ఆమోదం

నల్లగొండ, డిసెం 23

కాంచనపల్లి సర్ పంచ్ శ్రీ నాగిరెడ్డి అధ్యక్షతన జరిగిన నల్లగొండ పంచాయతీ సమితి సమావేశంలో

(చివరి పేజీ చూడుడు)

నేడు తారాగణం ఆగమనం

దర్శకనిర్మాత ... సుబోధ్ ముఖర్జీ.
నటశేఖర్ ... షమ్మీకపూర్.
అందాలతార ... సయీరాబాను.

దిల్షాద్ - (హైదరాబాద్)
కమల్ - (హైదరాబాద్) 3 థియేటర్లలో
అజంతా - (సికింద్రాబాద్)

నేడు అన్ని ఆటలకూ హాజరవుతారు.

సుబోధ్ ముఖర్జీస్

జంగ్లీ

(ఈస్టుమ్యాన్ కలర్)

తా॥ అందాల రాణి సైరాబాను, షమ్మీకపూర్, శశికళ, అనూప్‌కుమార్, అజాగ్, లలితాపవార్, హెలెన్.

నిర్మాత, దర్శకుడు: సుబోధ్ ముఖర్జీ సంగీతం: శంకర్ జైకిషన్.

దిల్‌షాద్ హైదరాబాద్. కమల్ హైదరాబాద్. అజంతా సికింద్రాబాద్.

అన్ని థియేటర్లలోను 4 ఆటలు: 12-15, 3-15, 6-30, 9-30.

నిరాశచెందక వెంటనే బుక్ చేసుకోండి.

4 వారముల వరకు కాంప్లిమెంటరీలు లేవు.

—ప్రకాశ్ పిక్చర్స్ విడుదల:



మంచి సువాసనకి, రుచికి

లంసా చాకొలెట్ టీని

లాసా స్పెషల్ టీని

ఎల్లప్పుడు ఉపయోగించండి

అన్ని పావులలోను దొరుకును

చైనా నీలగిరి టీ ఎంపోరియం

మొఘంజాహి మార్కెట్, హైదరాబాద్.

(New Standard)

ఆనందప్రదమైన క్రిస్మస్ పండుగకు ఆనందదాయకమైన సంగీతమయ విశోదం

గొప్ప చిత్రం!.....క్రిక్కిరిసిన ప్రేక్షకులు!!

నసీర్ హుస్సేన్ ఫిల్మ్స్:

జబ్ ప్యార్ కిసీసే హోతాహై

సంగీతం: శంకర్ జైకిషన్.

తా: దేవానంద్, ఆషాపారేఖ్, ప్రాణ్.

రాయల్ హైదరాబాదు. ప్రతి రోజు 3 ఆటలు: 3-15, 6-15, 9-30.

మినర్వా సికింద్రాబాదు. నేడు ఆటలు: 3-15, 6-15, 9-30.

అమెరికన్ పరిశ్రమ పనిచేసే తీరు తెన్నులు

ఢిల్లీ పారిశ్రామిక ప్రదర్శనం విశేషాలు

న్యూ ఢిల్లీ, డిసెం 24

న్యూ ఢిల్లీలో జరుగుతున్న భారత పారిశ్రామిక సంతలోని అమెరికన్ శాలలో అమెరికన్ పారిశ్రామిక రంగం యావత్తూ కళ్ళకు కట్టినట్లు కనపడుతుంది. ఇందులో ట్రాక్టర్ అసెంబ్లీలైను మొదలు, ప్లాస్టిక్ కప్పులు తయారుచేసే కార్మాగారం దాకా అన్నీ ఉన్నవి. వస్తువులను ఉత్పత్తి చేసేవి, అసెంబిల్ చేసేవీ, మరమ్మత్తు చేసేవీ, వందలకొలదీ యంత్రాలు ఇందులో ఉన్నవి.

ఇందులో ప్రదర్శించిన యంత్రాలలో పెచ్చుభాగం భారత పారిశ్రామిక అభివృద్ధికి తోడ్పడేనిమిత్తం ఉద్దేశించబడినట్టివి. సుశిక్షితులైన అమెరికన్ భారతీయ సాంకేతికులచే నిర్వహించబడుతున్న ఈ యంత్రాలను చూచినప్పుడు పరిశ్రమలు ఎట్లా పని చేస్తున్నదీ, పరిశ్రమల సాంకేతిక విజ్ఞానం ఎట్లా అభివృద్ధి అవుతున్నదీ ప్రత్యక్షంగా కనపడుతుంది.

ఇందులో ప్రదర్శించబడిన కాగితం తయారీ యంత్రం ఈనాడు ఇండియాకు అత్యంత ఉపయోగకరమైనట్టిది. చెరకు పిప్పినుంచి శ్రేష్ఠమైన కాగితం ఎట్లా తయారు చేసుకోవచునో ఈ యంత్రం ప్రక్కన వ్రాయబడి ఉన్నది. దీనిలో ప్రదర్శించబడిన అచ్చు యంత్రం, ఎన్‌గ్రేవింగు కెమేరాలు, ప్లేట్ మేకింగు యంత్రాలు ఇండియాలో చిన్న చిన్న ముద్రణాలయాలకు ఎంతో ఉపయోగకరమైనట్టివి.

శీఘ్రగతిని అచ్చు పనులు చేయడానికి అమెరికాలో అవలంబిస్తున్న కొన్ని కొత్తరకపు ఫొటోగ్రాఫిక్ విధానాలను కూడా ఈ ప్రదర్శనంలో చూడవచ్చును. ఈ నూతన విధానాలలో ఒకటి స్కాన్-ఏ-నైజరు. ఇది కొన్ని నిమిషాలలోనే డాక్యుమెంటులో గానీ, రసాయనాలతో గానీ పని లేకుండా ఫొటోగ్రాఫ్ ద్వారా అచ్చు చేయటానికి ప్లాస్టిక్ ప్లేట్లు తయారు చేస్తుంది.

అమెరికన్ శాలలో నాగటికర్రులు తయారు చేసే ఒక ఫౌండ్రీ కూడా ఉన్నది. ఈ ఫౌండ్రీలో భారత కర్షకులకు పనికివచ్చే నాగటి కర్రులు తయారు చేస్తారు. తుక్కు కడ్డీలను కొలిమిలో బాగా ఎర్రగా కాచి, ఇందుకోసం ప్రత్యేకంగా నిర్మింపబడిన రైలు టన్ను బరువుగల సిమ్మెంట్ క్రిందపెట్టి అణుగగొట్టి, తర్వాత 150 టన్నుల ప్రెస్సులో ట్రిమ్‌చేసి, కత్తిరించి, పాలిష్ చేస్తారు.

లోహపు రేకులపాపులో పెట్టెలకి, స్టవులకి ఉపయోగించే రేకులు తయారు చేస్తున్నారు. ఇందులో యంత్ర పరికరాలు, రంగుల విభాగంలో పెద్ద పెద్ద లేత్‌లు, గ్రిండర్లు పని చేస్తున్నవి.

ఇంకా చిన్న ట్రాక్టరు మొదలు, భారీ త్రవ్వకానికి భవన, ఆనకట్టల, రోడ్డు నిర్మాణాలకు ఉపయోగపడుతుంది.

అమెరికాలో పరిశ్రమలు కొత్త వస్తువుల ఉత్పత్తికి మాత్రమే పరిమితమై ఉండలేదు. పాత యంత్రాల మరమ్మత్తులు, పునర్నిర్మాణం, అక్కడ ముఖ్యభూమిక నిర్వహిస్తున్నవి. ఇట్లా మరమ్మత్తు చేయబడిన పునర్నిర్మించబడిన యంత్రాలుకూడా కొత్త యంత్రాలతో సమానముగా పని చేస్తున్నవి. ఈ ప్రదర్శనలో కార్ల ఇంజన్లను ఉత్తమ పరికరాలతో ప్రవీణులైన పనివాళ్ళు పునర్నిర్మించటాన్ని చూడవచ్చును.

ఇందులో అందరి దృష్టిని ఆకర్షించిన వాటిలో ఎగిరే కారు [ఏరో మొబైల్] ఒకటి. రోడ్లు మంచుతో, బురదతో నిండిఉన్నప్పుడు ఇండ్లకు పోయి రోగులను పరీక్షించటానికి ఇబ్బందులకు లోనైన ఒక పల్లెటూరి వైద్యుడు ఈ కారును కనిపెట్టాడు. ఈ కారు గాలి వత్తిడివల్ల ఏర్పడే ఎయిర్ కంటిషన్ మీద భూమిని ఆనకుండా నడుస్తుంది. ఈ కారు నేలకు 12 అంగుళాలఎత్తున గంటకు 80మైళ్ళ వేగంతో పరుగెత్తుతుంది. ప్రక్కలకు, వెనక్కూ కూడా ఇది నడువగలదు.

అమెరికన్ శాలలో మరొక ఆకర్షణీయమైన వస్తువు తొలి అమెరికన్ వ్యోమగామి ఆలెన్ షెపర్డు అంతరిక్షంలోకి వెళ్ళివచ్చిన "ఫ్రీడమ్-7" అనే మెర్క్యురీ కాప్సూలు ఎస్కేపు టవరు, రెట్రోరాకెట్‌లతో ఇందులో ప్రదర్శింపబడినవ్యోమగామి ప్లాస్టిక్ బొమ్మను కూడా దీని కిటికీలగుండా ప్రేక్షకులు చూడవచ్చును.

ఆర్కిటిక్ మండలానికి ఉత్తరాన అమెరికా నిర్మించిన మనిషి లేకుండా పనిచేసే వాతావరణ కేంద్రపు నమూనా కూడా అమెరికన్ శాలలో ప్రదర్శించ బడింది.

అమెరికన్ శాలలోని ప్లాస్టిక్‌ల ప్రదర్శనంలో గృహోపకరణాలుగా ఔషధాలలో, పరిశ్రమల్లో సిలికాన్స్ అనే ప్లాస్టిక్‌లు ఎలా ఉపయోగపడుతున్నది. ప్రేక్షకులు చూడవచ్చును. సిలికాన్లు వైద్యరంగంలో కృత్రిమ గుండెకవాటాలు గానూ, కృత్రిమ కీళ్ళుగానూ, వేళ్ళుగానూ, చేతులు గానూ, ఎలా ఉపయోగపడుతున్నదీ ఇందులో ప్రదర్శించ బడింది. ఈసదాశాలలో నీరుచొరని దుస్తులు, నీటిలో పల నడిచే కార్లు తయారు చేయచున్నుయీ ప్లాస్టిక్కుల విభాగంలోనే ఒక ఆటోమాటిక్ ఇంజక్షన్ మౌల్డింగ్ యంత్రం కూడా పని చేస్తున్నది. ప్లాస్టిక్ ద్రవం ప్రతి మూడు సెకండ్ల చదరపు అంగుళానికి 1000 పౌండ్ల వత్తిడి చొప్పున మౌల్డింగ్ యంత్రంలోకి వెళ్ళి ప్లాస్టిక్ కప్పులుగా తయారవుతుంది. మరొక యంత్రంలో ఇత్రిగేషన్, భవన నిర్మాణాలు, పరిశ్రమలలో పనికి వచ్చే ప్లాస్టిక్ గొట్టాలు తయారవుతవి.

ఆసక్తికరమైన మరొక ప్రదర్శన ఎలక్ట్రానిక్స్ భాషా బోధిని. విద్యార్థులు సిద్ధిత స్థలాలలో మైక్రోఫోన్లు ఇయర్ ఫోన్లు, టేప్ రికార్డర్లు పెట్టుకొని ఉంటారు. ఒక సెంట్రల్ కంట్రోలు బోర్డునుంచి ఇంగ్లీషులో పాఠం వినిపిస్తాంది. మరొక విభాగంలో సాంకేతికులకు టాన్సిస్టర్లను గురించి బోధించే ఎలక్ట్రానిక్ బోధనా తరగతి నిర్వహించ బడుచున్నది.

భారత-అమెరికా సహకారంతో కొనసాగుతున్న ప్రాజెక్టుల నమూనాలుకూడా అమెరికన్ శాలలో ప్రదర్శించబడినవి. ఎలెక్ట్రిక్ రైళ్ళు ఇండియాలో అమెరికా సహాయంతో నిర్మించబడుతున్న ఒక పెద్ద ఆనకట్ట నమూనా ప్రదర్శనానికి వచ్చే పిల్లల్ని బాగా ఆకర్షిస్తున్నది.

మానవుని శ్రమను తగ్గిస్తూ శ్రేష్ఠమైన వస్తు సముదాయాన్ని తక్కువ వెలకు ఉత్పత్తిచేసే ఆధునిక అమెరికన్ పద్ధతులను, సాంకేతిక విజ్ఞానం ప్రత్యక్షంగా ప్రదర్శించబడిన సువర్ణగోపురాల అమెరికన్ శాలలో మనసు రంజకమైన ఉద్యానవనాలు, ఫౌంటెనులు ప్రేక్షకులకు ఆనందం కలిగిస్తున్నవి. ఈ ప్రదర్శన ఇతివృత్తం "మానవ సేవకు పరిశ్రమలు"

విజ్ఞాన విశేషాలు

మెదడు చల్లబరిచే పద్ధతి, ప్రేవుల్లో రక్తస్రావ నిరోధం

శ్లాన్స్టన్ యూనివర్సిటీ సర్జన్లు తాము తొలిసారిగా కొత్త పద్ధతిలో బ్రెయిను ఆపరేషను జయప్రదంగా చేసినట్టు ప్రకటించారు. ఈ పద్ధతిలో రోగిమిగతా శరీరంఅంతా మామూలు ఉష్ణంలో ఉంచి బ్రెయిన్ మాత్రం బాగా చల్ల బరుస్తారు. ఒక రోగి విషయంలో ఇట్లా చల్లబడిన బ్రెయిన్‌కి 10 నిమిషాల పాటు ఆపరేషన్ చేయడానికి అవకాశం ఇచ్చుగా మరొక రోగి బ్రెయిన్ 30 నిమిషాలు పిలిచిందని ఈ డాక్టర్ తెలిపారు. మామూలుగా అయితే ప్రాణవాయువులేకపోతే నాల్గు నిమిషాలలోనే బ్రెయిన్ చెడిపోవటం ప్రారంభం అవుతుంది.

పశ్చిమ హోవెన్ (కనెక్టిట్) సర్జన్లిద్దరు ఒక చిట్కా ఉపయోగించి, పొట్టనుంచి, ప్రేవులనుంచి విపరీతంగా కారిపోతున్న నెత్తురును నిలిపివేసినట్టు తెలిపారు. రోగి శరీర ఉష్ణోగ్రత (టెంపరేచర్) ను మామూలు కంటే 10 డిగ్రీలు తగ్గించడంద్వారా ఇది సాధ్యమైందట రోగినిఎస్ సంచిలో పెట్టి టెంపరేచర్ 87.8 డిగ్రీలికి తగ్గించారు.

మలేరియా క్రిమి

మలేరియా వ్యాధి రావచ్చు నన్న అనుమానం కల్గిన రోగిశరీరంలో మలేరియా క్రిమి ఉనికిని సులు సూత్రంగా కనిపెట్టే పద్ధతిని వాల్టర్ రీడ్ మిలటరీ ఆస్పత్రి శాస్త్రజ్ఞులు కనుగొన్నారు. ప్రపంచంలో మలేరియా ప్రాంతాల ప్రజలకు ఇది గొప్ప ప్రయోజనకారి కావచ్చును. ఒక రకం రంగును రోగి నెత్తురులో కలిపితే కొద్దిపాటిశక్తిగల మైక్రోస్కోపులో కూడా మలేరియా క్రిములు తేలికగా కంటపడతవి.

కొత్త మత్తు మందు

రోగికి నరాలలో ఇంజక్షనుద్వారా ఎక్కించిన 15 సెకండ్లలో పూర్తిగా మత్తుకలిగించే జిపి-29 అనే కొత్త మత్తుమందును నిర్ణీత గడువు తరువాత రోగి నిద్రపోయి లేచినట్టు చటుక్కున లేచి కూర్చుంటాడు, తాను నిద్రపోయాడో, ఆపరేషన్ చేయించుకొన్నాడో కూడా రోగికి తెలియదు

బ్రెయిన్‌లోకి విద్యుత్తును ప్రవహింప చేయటంద్వారా మైకంకల్గించే పద్ధతిని మిసిసిపీ యూనివైద్య కేంద్రంలో ఇద్దరు రోగులకి ఇచ్చి జయప్రదంగా పని చేయించారు. 30 నిమిషాలపాటు అపరేషన్ జరిగిన తరువాత కరెంటు దీసివేయగానే ఈ రోగులు మేలుకొన్నారు, మామూలుగా మత్తుమందు వల్ల కలిగే దుర్గుణాలేవీ దీనివల్ల కనబడలేదు. ఈ పద్ధతి నిత్య వాడకానికి పనికి వస్తుందేమో తెల్సు కొనడానికి ఈ సర్జన్లు ఇంకా పరీక్ష చేస్తున్నారు.

మత్తుమందుగా ఉపయోగపడే వాయు పదార్థం ఒకదానిని కూడా అమెరికాలో కనిపెట్టారు. ఇది నిప్పు అంటుకోదు. ఉపయోగించటం తేలిక న్యూరోలాజికల్ సర్జన్ల అంతర్జాతీయ మహాసభలో ఈ విషయం వెల్లడించబడింది. ఈ వాయువుపదార్థం (గాస్) పేరు పెంట్రోన్ ఇది బ్రెయిన్ ఆపరేషన్లకు బాగా పనికి వస్తుందట.

1961 లో శస్త్రచికిత్స విషయంలో సాధించిన కొత్త విషయాలలో బ్రెయిన్ బబ్బుల్చికిత్సకు అణుస్ఫాటకం నుంచి వెలువడే ప్రోటాన్ కిరణాల (అతి శక్తిమంతమైన రేడియో ధార్మిక కణాలు) ను ఉపయోగించటం ఒకటి బ్రెయిన్ ట్యూమర్లు, పార్కిన్స్‌న్ వ్యాధి వంటి వాటికి దిని ఉపయోగమట.

నిమ్మజాతి చెట్లకు రాగి, తుత్తునాగము

నిమ్మ, నారింజ జాతుల చెట్లు ఒక్కొక్కప్పుడు చిత్రంగా అవుతాయి. వాటి పెరుగుదల నిలిచిపోతుంది. కాపు తగ్గుతుంది. కాసిన కాయలు నాసి రకంగా వుంటవి. పరిస్థితి అలాగే వుంటే చివరకు చెట్టు చచ్చిపోతుంది. చెట్లకు సాగు బాగా వున్నా, ఎరువులు వేసినా అవి అలాగే వుంటాయి.

దీనికి ముఖ్య కారణం చెట్లకు రాగి, తుత్తునాగం లభించకపోవడమే. ఈ రెండు పదార్థములను చెట్లు నేల నుండిగాని, వేసిన ఎరువులనుండిగాని పొందుతాయి. ఇవి చెట్లకు కొద్ది ప్రమాణాలలో అందితే చాలు.

నిమ్మ జాతి చెట్లకు కావలసిన రాగి లభించకపోతే ఈ క్రింది లక్షణాలు కన్పిస్తాయి, చెట్టు చెరడు నుంచి జిగురు కారటం మొదలవుతుంది. పాత క్రొనులపై పెద్దగా, ముదురు పచ్చగా, మెలితిరిగి వికృతంగా వుండే ఆకులు మొలుస్తాయి. క్షీణించిపొయ్యే చిన్న కొమ్మలపై పలు రెమ్మలు పుట్టుకొస్తాయి. ఎర్రటి కణితులు పడతాయి. కాయల తొక్కలపై జేగురు రంగు పగుళ్ళు కన్పిస్తవి. కాయ పైభాగం నునుపుగా వుండక గరుకుబారుకుంది. కాయలుకూడా పగుల్లిస్తాయి. వాటి ఆకారం వికృతముగా వుంటుంది. తొక్కపై గోధుమ రంగు గతకలు పడతాయి.

ఇక తుత్తునాగం లభించనప్పుడు చెట్లపై కన్పించే లక్షణాలు ఇవి: ఆకుల ప్రక్కన ఈనెలపైన, మధ్యన అసహజమైన ఆకుపచ్చ పట్టీలు యేర్పడుతవి. ఈనెల మధ్యన ఆకు కణజాలం లేక ఆకుపచ్చ లేదా లేబసిమి రంగుకు తిరుగుతుంది. రెమ్మలపై సన్నని ఆకులు పుట్టుకొస్తవి. వాటికి కురుచని నడిమి కణుపులు వుంటాయి. చెట్టు నిలువుగా గుబురుగా పెరుగుతుంది. పుల్ల విరుగుడు తెగులు పడుతుంది. కాయలు గిడసబారి కోనుగా వుంటాయి. కాయలోపలి గుజ్జు చెక్కపలె గట్టిబారుతుంది. రుచి వుండదు.

పై చెప్పిన లక్షణాలన్నీ గానీ లేదా కొన్ని గాని కన్పించవచ్చు. కొన్ని చెట్లకు రాగి మాత్రమే కొన్నిటికి తుత్తునాగం మాత్రమే అవసరము కావచ్చు. కొన్ని చెట్లలో ఆ రెండూ అవసరమనిపించే లక్షణాలు కన్పించవచ్చు. అటువంటప్పుడు వాటికి రాగి, తుత్తునాగముల కాంపౌండ్లు వేయాలి. వాటిని చెట్లకు పిచికారీ చేయవచ్చు. లేదా నేలకు వేయవచ్చు. పిచికారీ చేయడం శ్రేష్ఠం.

ఆరు ఔన్సుల కాపర్ సల్ఫేటును అర గ్యాలను నీటిలో కరగించాలి. అరగ్యాలను నీటిలో కాల్చి ఆర్పనున్నంవేసి మిశ్రణం తయారుచేయాలి. కాపర్ సల్ఫేటు ద్రవమును గుడ్డతో ఒక మట్టి పాత్రలోకి వడపొయ్యాలి. నున్నపు మిశ్రణమునుకూడా అలాగే వడపొయ్యాలి. దాన్ని బాగా కలిపి మొత్తం నాలుగు గ్యాలనుల ద్రవమయ్యేట్టుగా కొంత నీరు పొయ్యాలి. జింక్ సల్ఫేటు ద్రవమునుకూడా అలాగే తయారు చెయ్యాలి.

చెట్లకు రాగి తుత్తునాగము రెండు అవసరమైనట్లయితే మొదట వాటిపై కాపర్ సల్ఫేటు ద్రవమును పిచికారీ చేసి ఆ తరువాత పక్షం రోజులకు జింక్ సల్ఫేట్ ద్రవమును పిచికారీ చెయ్యాలి.

ఈ ద్రవమును చెట్లకు కాయలు పడ్డ వెంటనే గాని లేదా తొలకరికి ముందుగాని చల్లాలి. రెండుమూడు మార్లు చల్లవలసి రావచ్చు. ఉప్పు నేలలకు, చవిటి నేలలకు పిచికారీచేయడం మంచిది.

వర్షాలున్నప్పుడు పిచికారీ చేయవలసివస్తే స్ప్రేకు ఏదైనా జిగురు పదార్థం చేర్చాలి.

ఎప్పటికప్పుడు కొత్త ద్రవం తయారు చేసుకోవాలిగాని నిల్వవున్న వాటిని చల్లరాదు.

రాగిని తుత్తునాగమును అవసరం కన్పించినప్పుడేవేయాలిగాని ఎప్పుడూ వేయకూడదు, అంటే అదొక అలవాటు కారాదు.

రాగిని, తుత్తునాగమును నేలకు వేయదలచినట్లయితే ఎకరానికి మొదలు 10 పౌనుల కాంపౌండ్లు చాలు. వీటిని పశువుల ఎరువుతోగాని లేదా రసాయనిక ఎరువులతోగాని కలిపివేయాలి. అయితే అలా నేలకు వేసినందువల్ల చవిటి నేలలకు ఫలితం కనపడదు.

నిమ్మజాతి చెట్లకు మరీ ఎక్కువగా నష్టజనివుండే రసాయనిక ఎరువులు వేసినట్లయితే అప్పుడు వాటికి రాగి తుత్తునాగము ఆకలికూడా ఎక్కువై ఆ పదార్థములను తప్పక లభింపజేయవలసిన అగత్యం ఏర్పడుతుంది. కాబట్టి చెడు ఫలితాలు కలుగని విధంగా ఈ చెట్లకు ఎరువులు వేయాలి.

నిమ్మజాతి చెట్లలో ఆఖరుదశలలో మాత్రమే రాగి తుత్తునాగపు ఆకలి చిహ్నాలు కన్పిస్తాయి. ఆరంభంలో ఆ చిహ్నాలు కన్పించవు. మొదట చెట్ల పరిస్థితి క్షీణించి వాటికాపుతగ్గిపోయి ఆ తరువాత ఇతర లక్షణాలు కన్పిస్తాయి. కనుక చెట్లను తరచు కనిపెట్టి వుండాలి.

(ఐ. సి. ఎ. ఆర్)

జాషువా కవికిసన్మానం

(మా. వి.)

హైదరాబాదు, డిసెం 23

నవక్రైస్తవ సమాజం సభ్యులు నిన్నసాయంత్రం నవయుగకవి చక్రవర్తి శ్రీ గుర్రంజాషువా కవికి నారాయణగూడ వై. యం. సి. ఏ. హాలులో ఘనముగా సన్మానం చేశారు. ఈ సందర్భంలో జరిగిన సభకు రాష్ట్ర శాసనసభాపతి శ్రీ అయ్యదేవర శాలేశ్వరరావు పంతులుగారు అధ్యక్షత వహిస్తూ భారతీయ సంస్కృతి సమాజ పరిస్థితులను వాటి పరిణామాలను ప్రస్తావించి మధ్యలో తలెత్తిన కులమత వర్గ భేదాలను వ్యత్యాసాలను నిష్కర్షిమింపచేయుటకయి కృషి జరుగుతోందనికొంతవరకు దానిలో ప్రోత్సాహకరమయిన సత్ఫలితాలను సాధించ గలిగామన్నారు. యువతరానికి చెందినవారు నవభారత నిర్మాణానికై మత ప్రవక్తలు సూచించిన ప్రవచనాలను దృష్టిలో పెట్టుకొని నిస్వార్థంగా దేశసేవ చేయడానికి పూనుకోవలసిందని హితవుచెప్పారు. యీ రాష్ట్రములో వెనుకబడ్డకులాలకు చెందిన హరిజనుడు ముఖ్యమంత్రిగాను, అదేకులానికి చెందిన మరో మహిళ శాసనసభ ఉపాధ్యక్షురాలుగాను వుండి పార్లమెంటరీ రాజకీయ వ్యవహారాలను కడుసమర్థతతో నిర్వహించుటకు అవకాశము కలిగినందుకు తెలుగు వారుకుచెందిన ప్రజలు గర్వించతగ్గ విషయమని యీ విధంగా ఈరాష్ట్రం దేశానికే ఆదర్శప్రాయం కాగలిగిందన్న అభిప్రాయాన్ని ఆయన వ్యక్తం చేశారు. మత సామరస్యత కొరకు వర్ణవిచక్షణ లేకుండా నవయువకులంతా సమైక్యతాదృష్టి నలవరచుకొని కృషిచేయ వలసిందని శ్రీ పంతులుగారు సలహా యిచ్చారు. శ్రీ బెనర్జీ సమాజం కార్యదర్శి నివేదికను అందచేశారు శ్రీ ఎస్. వి. కొండపి, శ్రీజాషువాకవిని సభికులకు పరిచయం చేస్తూ ఆయన కవితారీతులను ప్రస్తావించారు. శ్రీ దివాకర్ల వేంకటావధాని మాట్లాడుతూ శ్రీ జాషువా కవిత తెలుగు నుడికారానికి చెందివుండటమే కాక సరస ప్రసన్నత జాతీయాలు దానిలో గోచరిస్తాయన్నారు. యీ కారణాన జాషువా కవిత్వంలో గంభీరమయిన భావాలు, సంస్కరణాభిలాష ప్రతిబింబిస్తాయనడానికి ఆయన రచనలే సాక్ష్యాలని మని తెలుగుసాహితికి అమూల్య రత్నాలుగా రూపొందాయన్న అభిప్రాయాన్ని ఆయన వ్యక్తంచేశారు. శ్రీ జాషువా నవక్రైస్తవ సమాజంచే ప్రచురించబడ్డ "నవక్రైస్తవ" క్రిస్మస్ సంచికను ఆవిష్కరిస్తూ ఆంధ్రక్రైస్తవులలో దొరలుమాట్లాడేతెలుగుభాషను అనుకరించాలన్న అభిలాష కనపడుతున్నదిగాని భాషలో పూర్తి పరిచయం పొందాలన్న ఆసక్తి చూపేవారు బహు స్వల్పసంఖ్యలో వున్నారని భాష నేర్చుకోవాలన్న ఆసక్తిని అలవర్చుకోవలసిందని యువకులను కోరుతున్నామన్నారు. బైబిల్‌లో ప్రవక్తలు చెప్పిన ప్రవచనాలను క్రియాకూన్యంగా మనం చేయరాదని త్రికరణశుద్ధిగా వాటిని పాటిస్తూ సామరస్యదృష్టితో స్వీయకర్తవ్యాన్ని నిర్వహించుటకు యువక్రైస్తవులు పూనుకోవాలనిఆయనహితవుచెప్పారు తమకు దేశములో అశేష ఘనసన్మానాలు జరిగాయని అవి అన్నీ ఒకయెత్తు అని యిప్పుడు తోటిసోదరులు సన్నిహితులు చెప్తున్న యీ సత్కారం ఒకయెత్తుఅని పేర్కొంటూ దీనిని అమూల్యమయినదిగా తాము భావిస్తున్నామని ఆయన అన్నారు. విశ్వమానవ ప్రయోజనం కొరకే తాము కవిత్వాన్ని వ్రాస్తున్నామని సన్మానాలకు పారితోషికాలకు రచనలను పాడించటం లేదని శ్రీ జాషువా చెప్పి స్వీయకవితాగానం చేశారు. నవక్రైస్తవ సమాజం కార్యదర్శి వందన సమర్పణ చేశారు.

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ డి.సంజీవయ్య మెదక్ జిల్లా సిద్దిపేటలో బాలికల ఉన్నత పాఠశాలకు శంకుస్థాపన చేసిన దృశ్యం.

ఆదేరోజు సిద్దిపేట పంచాయత్ సమితికి దీపమును వెలిగించుట ద్వారా మంత్రి పారంభోత్సవము కూడ జరిపిన దృశ్యం చూడవగును.

ఇండోనీషియాతో రాజీకి డచ్ ప్రధాని సంసిద్ధత

పశ్చిమఇరియన్ విముక్తికి ఏక్షణాన్నయినాసిద్ధంగా ఉండాలని బలాలకు ఇండోనీషియా హెచ్చరిక

జకార్తా, డిసెం 24

డచ్చి పాలనలోవున్న పశ్చిమయిరియన్ ప్రాంతాన్ని స్వాధీనం చేసుకొనుటకై యేక్షణంలోనయినా చర్య తీసుకొనుటకు మీస్థావరాలలో సంసిద్ధులయివుండవలసిందని ఇండోనేషియా సైనికబలగాలకు నిన్న ఆదేశాలుఇవ్వబడినవి.

ఈ సమయంలోనే హేగ్ లో తన మంత్రివర్గ సమావేశం పూర్తి అయిన మీదట డచ్చి ప్రధాని ప్రొఫెసర్ జాండీక్వే సమితి ఉన్నత కార్యదర్శి యుథాంట్‌కు పంపిన కేబుల్ లో హాలెండ్ ఇండోనేషియాతో సమాధాన పడాలని అభిలషిస్తున్నదని పరిస్థితులు విషమింపచేసేచర్యలేవీతీసుకోబడవని హామీయిచ్చారు.

ఇండోనేషియా అధ్యక్షుడు సుకర్నో క్రిస్మస్ పండుగసందర్భంలో ప్రజలకిచ్చిన సందేశంలో శాంతి వైభవోన్నతి యిరువైపుసమకూరలేదనిదానికి భగవంతుని అభీష్టాలను తలదాల్చని మనుష్యులేకారా పుండటమే ప్రబల కారణమన్నారు.

నిన్న జకార్తాలో జరిగిన సైనికదళాల వార్షికవిన్యాసంలో దేశరక్షణ మంత్రి సర్వసేనాని అయిన జనరల్ అబ్దుల్ హ్యారిస్ నాసూషన్ ప్రసంగిస్తూ పశ్చిమయిరియన్ ప్రాంతవిముక్తికయి యీ నెల 19 న ప్రెసిడెంటు సుకర్నో యిచ్చినఆదేశంపై తీసుకొనబోయే అనంతరచర్యలను గురించి ప్రపంచం అంతా ఆతురతతో వేచియున్నది.

స్వయంనిర్ణయ సూత్రముపేరుతో డచ్ ప్రభుత్వం ఆడిన నాటకాలను మనం చవి చూచాం. యింకా ఎంతో కాలంమనలను డచ్ వారు మోసగించరు. డచ్ ప్రభుత్వం యిరియన్ పాలనను మన స్వాధీనం చేయుటమే స్వీయ కర్తవ్యంగా గుర్తించట మవసరం.

ప్రసిడెంట్ యిచ్చిన ఆదేశాలను ఫలప్రదం చేసే స్థితిలో మనమున్నపుడు వున్నాము. యేక్షణంలోనయినాచర్య తీసుకొనుటకు మీమీ స్థానాలలో అప్రమత్తతతో ఉండండని రక్షణ మంత్రి ఉద్బోధించారు.

మలుకాస్ దీవుల మిలటరీ కమాండర్ పశ్చిమ యిరియన్ గవర్నరు కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరుపుటకై జకార్తా విమానంలో వచ్చారు.

ఇరియన్‌లో పని చేయడానికి 20 లక్షల మంది కమ్యూనిస్టులు సిద్ధంగా వున్నారని పార్టీ నాయకుడు శ్రీ డి ఎన్. ఐదిత్ నిన్న జరిగిన యువజన మహాసభలో వెల్లడించాడు.

దక్షిణ రొడీషియా నుండి కటాంగాలోకి కిరాయిసేనల ప్రవేశం

న్యూయార్క్, డిసెం 24

ఐరోపా కిరాయిసైనికులతో నిండిన జీపుకార్లు కటాంగాలో ప్రవేశించడానికి దక్షిణరొడీషియా అనుమతిస్తున్న అంశం బ్రిటిష్ ప్రభుత్వదృష్టికి తెస్తూ సమితి ఉన్నతకార్యదర్శి ఉథాంట్ ఒక ఆక్షేపణ తెలియచేశాడట.

రాష్ట్ర రిపబ్లికన్ పార్టీ

నికిరిదాబాద్, డిసెం 24

ఆంధ్రప్రదేశ్ రిపబ్లికన్ పార్టీ ఎన్నికల కమిటీ ఆదిలాబాద్ జిల్లాకు యీ దిగువ అభ్యర్థుల్ని ప్రకటించింది:

ముధోల్ (శంకరగిరి గోస్వామి) చిన్నూరు (రి-గణపత్). నిర్మల్, ఆదిలాబాద్ అభ్యర్థులు ఇంకా తేలలేదు.

బెర్లిన్‌పై రష్యాతో చర్చల అవకాశం

మాస్కోలోని అమెరికా రాయబారి ప్రయత్నించాలని కెన్నడీ, మాక్మిలన్

హామిల్టన్ (బెర్ముడా), డిసెం 23

బెర్లిన్ వ్యవహారంపై సంప్రదింపులకు సహేతుక ప్రాతిపదిక లభించగలదేమో ప్రయత్నించేందుకు మాస్కోలోని అమెరికా రాయబారి సోవియట్ ప్రభుత్వంతో మాతనాలు జరుపాలని ప్రెసిడెంట్ కెన్నడీ, బ్రిటిష్ ప్రధాని మాక్మిలన్‌లు గతరాత్రి ప్రకటించారు.

చౌటుప్పల పంచాయతి సమితి

చౌటుప్పల, డిసెం 23

చౌటుప్పల పంచాయతి సమితి బడ్జెటు సమావేశం యీనెల 19, 20 తేదీలలో జరిగి ఏకగ్రీవంగా బడ్జెటు ఆమోదించబడింది.

ఫ్రెంచివారిప్రవేశంపై అరబ్ రిపబ్లిక్ నిషేధం

కైరో, డిసెం 23

అరబ్ రిపబ్లిక్‌లో ప్రవేశించడానికి శాశ్వతాధికారంగా ఫ్రెంచివారు నిషేధింపబడినట్లు యిక్కడ అభిజ్ఞ వర్గాలు వెల్లడించాయి. అధికారులేమీ వ్యాఖ్యానించలేదు.

కటాంగా పార్లమెంటరీ ప్రతినిధివర్గం

లియోపాల్డువిల్ పంపబడగలదట

ఎలిజబెత్‌విల్, డిసెం 24

కాంగో రాజ్యాంగపు మార్పులవిషయమై కేంద్రకాంగో ప్రభుత్వంతో సంప్రదింపుల నిమిత్తం కాంగో పార్లమెంటరీ ప్రతినిధి వర్గాన్ని పంపుతామని కటాంగా ప్రభుత్వం గత రాత్రి ప్రకటించింది. అయితే యీ ప్రతినిధి వర్గం ఎప్పుడు బయలుదేరేదీ తెలుపబడలేదు.

ప్రకటన

పశు పోషణశాఖ (ఆంధ్రప్రదేశ్)

ప్రయివేటు కోళ్ల పెంపకందార్లకు అప్పులు మంజూరుచేసే పథకం

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పశు పోషణశాఖ ఇచ్చే అప్పులతో కోళ్ళ పెంపకం పరిశ్రమలను అభివృద్ధి పరచుకొనగోరే ప్రయివేటుకోళ్ళ పెంపకందారుల నుండి అట్టిఅప్పులకై దరఖాస్తులు కోరబడుతున్నవి.

దరఖాస్తుదారులు క్రిందివరతులను పూర్తిచేయాలి:

1. దరఖాస్తుదారు హైదరాబాదు లేక సికింద్రాబాద్ లేక ఇంట నగరాల మునిసిపల్ హద్దులకు 5 మైళ్ళలోపు నివసిస్తూ ఉండాలి.
2. పెంపకందారు కనీసం 100 గ్రుడ్లుపెట్టే కోళ్ళనుగాని, నెల వయస్సుకు పైబడిన 100 కోళ్ళుగాని కలిగియుండి, వాటి నివాసానికై కోళ్ళగూళ్ళు లేక గృహాలు లేక రెంటినీ కలిగి ఉండాలి. నివాస ఆవరణలో విద్యుచ్ఛక్తి సౌకర్యం కలిగి ఉన్నవాళ్లకు అప్పులు మంజూరుచేయటంలో ప్రాముఖ్యం ఇస్తారు.
3. కనీసం 100 పెద్దకోళ్ళుగల చిన్న యూనిట్‌ను పోషించటానికి కావలసిన వసతి కలిగి ఉండాలి.
4. పశుపోషణ శాఖ అధికారులు దరఖాస్తుదారుల కోళ్ళ పెంపకం యూనిట్లను తనిఖీచేసిన తర్వాతనే అప్పులు మంజూరు చేస్తారు.
5. మంజూరుచేసిన అప్పుల పంపకానికి ముందు కోళ్ళ అభివృద్ధి అధికారి కార్యాలయానికి జామీనుదారులు హాజరై అవసరమయిన అగ్రిమెంటు బాండులు వ్రాసియివ్వాలి.
6. నిమ్నజాతులు, నిమ్నతెగలు, ఇతర వెనుకబడిన తరగతులకు చెందిన దరఖాస్తుదారులు డిప్యూటీ తహశీల్‌దారు హోదాకు తక్కువకాని రెవిన్యూ అధికారులనుండి ఆ విషయం తెలిపే ధ్రువపత్రాన్ని పొంది, దానిని దరఖాస్తుతోపాటు జతచేయాలి.
7. ఎన్నికయిన దరఖాస్తుదారులకు రు. 500 ల వరకు అప్పుమంజూరు చేస్తారు.

ఋణం డబ్బుయిచ్చిన తేదీ నుండి మూడు సంవత్సరాలలో త్రైమాసిక వాయిదారూపముగా ఈఋణాన్ని వసూలుచేస్తారు. అప్పుమంజూరైన ఒక సంవత్సరం తర్వాత మొదటి వాయిదా డబ్బు వసూలు చేస్తారు.

హైదరాబాదు-హిమాయత్‌నగర్‌లోని నెం. 8-2-261 గృహములో ఉన్న కోళ్ళపెంపకం అభివృద్ధి అధికారికి 1962 జనవరి 10 వ తేదీలోపున అందునట్లుగా దరఖాస్తులు పంపాలి.

గమనిక: దరఖాస్తులు,అవసరమైన ఇతరవివరాలకుకోళ్ళ పెంపకం అభివృద్ధి అధికారిని సంప్రతించవచ్చును.

ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ ఎలక్ట్రిసిటీ బోర్డు

టెండర్ నోటీస్

సూపరింటెండింగ్ ఇంజనీర్, కన్‌స్ట్రక్షన్, తెలంగాణ సర్కిల్, 7-1-29 మోనాక్ ఉస్మాన్, అమీర్‌పేట, హైదరాబాద్-16 అడ్రసుకు .....టెండర్ స్పెసిఫికేషన్ నెంబరుకు..... .....దానికి టెండరు అని పేర్కొని దిగువ అంశములకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.

క్రమ సంఖ్య	పని పేరు	స్పెసిఫికేషన్ నెంబర్	స్పెసిఫికేషన్ ఖరీదు	టెండర్ అందిన తేదీ	టెండర్ నెంబరు మరియు నైట్ అసైన్‌మెంట్
1.	సికింద్రాబాద్, తిమ్మాజీ గిరిలో సెంట్రల్ డీసెల్ స్టేషన్‌వద్ద పవర్ హౌస్ బిల్డింగ్ నిర్మాణం.	C-12	రు. 5-10	10-1-62 (సా॥ 2-0గం.)	రు. 1,675/-
2.	సికింద్రాబాద్ తిమ్మాజీ గిరిలో సెంట్రల్ డీసెల్ స్టేషన్‌వద్ద 44'-0" × 148'-8" పవర్ హౌస్ షెడ్ ఏర్పాటుకు 44'-0" స్టీల్‌రూఫ్ ట్రస్సెస్ 16 సప్లయి, ఫాబ్రికేషన్.	C-13	రు. 8-06	10-1-62 (సా॥ 2-0గం.)	రు. 125/-
3.	80'×80" షెడ్ ఏర్పాటుకు ప్రక్కగోడ కొరకు ప్లాంచియన్స్, పర్లిన్స్ రన్నర్స్‌తో 80 అ. స్పాన్ స్టీల్‌రూఫ్ ట్రస్సెస్ 7 సప్లయి, ఫాబ్రికేషన్.	C-14	రు. 8-06	10-1-62 (సా॥ 2-0గం.)	రు. 125/-
4.	హుసేన్‌సాగర్ పవర్ హౌస్ వద్ద టర్బో ఆల్టర్ నేటర్ సెట్టు 2.5 ఎమ్. డబ్ల్యు. 2 స్థలమునకు కలుపుట మరియు పవర్ హౌస్ భవనపు నిర్మాణం.	C-15	రు. 5-10	10-1-62 (సా॥2-0గం.)	రు. 1,200/-

టెండర్లు అదేరోజు (అనగా) 10-1-62 సా॥ 3-0 గం. తెరువబడును.

పూర్తి వివరములగల స్పెసిఫికేషన్‌ను, టెండర్ స్పెసిఫికేషన్ ఖరీదు మణియార్డరు ద్వారా ఫీఫ్ అకౌంటెంట్ కన్‌స్ట్రక్షన్‌కు పంపేయెడల పోస్టల్ ఎసీదు, లేక నగదు చెల్లించేయెడల నగదురసీదు దిగువ వారికి చూపించి పొందవచ్చును.

చెక్కులు, పోస్టల్ ఆర్డర్లు, స్టాంపులు అంగీకరించబడవు.

స్పెసిఫికేషన్‌కు చెల్లించిన పైకం వాపసు యివ్వబడదు.

(సం) సూపరింటెండింగ్ ఇంజనీర్

టెలిఫోన్: 32420 కన్‌స్ట్రక్షన్: ఎ. పి. ఎస్. ఇ. బి.

టెలిగ్రామ్: టెలింగర్. హైదరాబాద్.

మీ బట్టలను చూచి గర్వపడండి

వాటిని డెట్‌తో ఉతకండి

- డెట్‌తో ఉతికిన బట్టలు ప్రకాశవంతముగా నుండును. డెట్‌లోగల మురికిని వదల్చే ప్రత్యేక ద్రవ్యములు మీ బట్టలకు క్రొత్తదనాన్ని నుండు ప్రకాశవంతమును చేకూర్చును.
- డెట్‌తో ఉతికిన అతి తెల్లగానుండును. డెట్ సంపూర్ణముగా మురికి వదల్చే పొడరు. మీరు డెట్‌తో ఉతికిన బట్టలకు ప్రత్యేకముగా నీలి పెట్ట నవసరములేదు. తెలుపువస్త్రములకు అధికముగా మరేమియూ వాడనవసరము లేదు. ఎందుచేతననగా డెట్‌లో ఆప్టికల్ బ్రైటనరీ కలదు.
- డెట్‌తో ఉతికినవనగా ఆధునిక పద్ధతితో ఉతుకబడిన బట్టన్నమాట. ఉప్పునీరు మరియు మంచినీటిలో కూడా డెట్ శక్తివంతముగా పనిచేయును. అది పమ్మర్థియగు నురుగు నిచ్చును. డెట్ అన్నిరకములైన దుస్తులకు— మాటు, సిల్కు, రేయాన్, ఉన్ని — తెలుపు లేక రంగులు... మంచిది.

డెట్ అతి తెల్లగాను, అతి కాంతిగాను ఉతుకును!

స్వస్తిక్ ఆయిల్ మిల్స్ లి., బొంబాయి

Shitpi S.O.M. 21 Tel

బార్గెయిన్ ఆఫర్! 37 న.పై. ఆఫ్

డెట్ మీడియం డబుల్ ప్యాక్‌కు ... పై ప్యాకు పూర్తి కాకమునుపే త్వరపడండి!

ఇండియా వస్తున్న అమెరికన్ కీలుబొమ్మ లాట బృందం

హైదరాబాదులో జనవరి 7,8,9 లలో ప్రదర్శనలు

భారతదేశంలో ఈ జనవరి మొదలుకొని మూడు నెలల పాటు కీలుబొమ్మలాట [పపెట్‌షో] లు ప్రదర్శించేందుకు వస్తున్న అమెరికన్ బృందం న్యూయార్కులోని గ్రీన్విచ్ విలేజిలో 1700 కీలుబొమ్మలుగల ఆరు అంతస్తుల మేడలో హడావిడిగా పన్నాహాలు చేసుకొంటున్నది. వీటిలో 150 బొమ్మలతో విల్, కోరా బెయిర్డు దంపతులు భారతీయులకు వినోదం చేకూర్చబోతున్నారు.

బెయిర్డు దంపతులు తామూ ఆ బొమ్మల్లోని వాళ్ళమే అనుకుంటారు. అందుచే వారు మాట్లాడుతూ "ఒక విధంగా చూస్తే, మా తాత ముత్తాతలదేశానికిరిగివస్తున్నాం" అన్నారు కీలుబొమ్మలాటకుఅసలుభారతదేశమే మూలమని ప్రేమానికులు అనేక మంది ఒప్పుకొంటారు. ఈ పర్యటన ఒక పుణ్య తీర్థ యాత్రవంటిది. అని అనిపిస్తుంది. వాటివంక ఒకసారి చూడండి. ప్రయాణం కోసం అవి ఎలాఎదురు చూస్తున్నవో."

ఆ బొమ్మల్లో కొన్నింటిని గోడలకు తగిలించారు. మూలల్లో కుప్పలా వేశారు. దారాలుతగిలించి ఒకప్రక్కగా కదలకుండా పడవేశారు. ఏ బొమ్మవంక చూచినా తనను కూడా భారతదేశానికి తీసుకుపొమ్మని బెయిర్డును ప్రాధేయ పడుతున్నట్లు కనిపించింది.

మత్స్య కన్యలు, ఓడ దొంగలతో కూడిన జానపథగాథ "దేవీ జోన్స్" "లాకర్" ప్రదర్శనలో పాల్గొనే బొమ్మలనూ, వివిధ దేశాల సంప్రదాయాలను చిత్రించే బొమ్మలనూ ఎన్నికచేశారు- బెయిర్డు దంపతులవద్ద వేర్వేరు దేశాలలో తయారయిన బొమ్మలు ఎన్నో ఉన్నవి- వీటినన్నింటిని దుమ్ముదులిపి, శుభ్రంచేసి, కొత్త దుస్తులు వేసి భారతదేశ యాత్రకు సకల హంగులనూ వాటికి సమకూరుస్తున్నారు.

తాను వాడ్‌విల్ వినోద ప్రదర్శనల్లో ఉపయోగించి అమెరికన్ ప్రేక్షకులక్షేమన్ననలందుకొన్న బొమ్మలను కూడా వెంటతీసుకు వెళ్ళుతున్నట్లు శ్రీ బెయిర్డు చెప్పారు-

తాము చూపదలచుకొన్న కీలుబొమ్మలాటలు ఏషియన్ సంస్కృతుల ప్రతిబింబాలు లాగానే ఉంటవా అని అడిగిన ఒక ప్రశ్నకు జవాబుగా శ్రీ బెయిర్డు "అలా మేం చేస్తే మా భావానికి వ్యతిరేకంగా వ్యవహరించినట్లవుతుంది- అమెరికన్ సంస్కృతిని ప్రతిబింబిస్తూ, అమెరికన్ ప్రేక్షకులను కవ్వించి నవ్వించిన ప్రదర్శనలనే ఈ మా యాత్రలో కూడా ఏర్పాటు చేస్తాం- మేమేం ప్రత్యేక సందేశం ఇవ్వటానికిలా బయలుదేరటం లేదు. అయితే ఈ విధంగా మా ప్రజలను గురించి ఇతరులు మరింత అర్థంచేసుకోగలరని మేము విశ్వసిస్తున్నాం".

కీలు బొమ్మలను తయారుచేయటం ప్రదర్శనలు ఏర్పాటు చేయటం- నిర్వహించటం, పాత్రలను సృష్టించడం లాంటి అమెరికన్ కీలుబొమ్మలాట కళను గురించి లక్నోకు సమీపంలో ఉన్న ఉపయోజన విద్యా కేంద్రం (లిటరసీ విలేజ్)లో ప్రదర్శన జరుపుతామని శ్రీ బెయిర్డు వివరించారు. అదే సమయంలో భారత దేశంలోని కీలు బొమ్మలాటలను గురించి కూడా తెలుసుకొంటామన్నారు- తమ అమెరికన్ కీలుబొమ్మలను కొన్నిటిని ఇచ్చి వాటికి బదులుగా ఇతర దేశాల బొమ్మలను తెచ్చుకొందామనుకొంటున్నామన్నారు- తన కార్యక్రమములో భారత కీలు బొమ్మలాటను కూడా ప్రవేశపెడదామని ఆశిస్తున్నామన్నారు. భారతీయ సంగీతాన్ని కూడా దానికి జోడిద్దామనుకొంటున్నామన్నారు.

తమప్రదర్శనలో అమెరికన్ కళ ఎక్కువగా ద్యోతక మవుతున్నా అది భారతీయ ప్రేక్షకులకు కూడా హృదయంగమంగా ఉంటుందని భావిస్తున్నామన్నారాయన. "హాస్యం, మూగ సౌజన్యతో భావ ప్రకటన ప్రపంచంలో అందరకూ బాగా అర్థమవుతవి" అన్నారు. తాము ప్రదర్శనలు జరిపే పట్టణాలు పల్లెల్లో స్థానిక భాషల్లో మాట్లాడే పాత్రలనుగురించి వివరించేటందుకు ప్రత్యేకంగాకొందరు వ్యక్తులను ఏర్పాటు చేస్తామన్నారు. బెయిర్డు వెంట కీలు బొమ్మలాటలో సిద్ధహస్తురాలని పేర్కొంచిన బెయర్డు సరీ 12 సంవత్సరాలుగా మా వద్దపని చేస్తున్న మరో 6 గురు సిబ్బంది వస్తున్నారు. వారిలో ప్రతి వ్యక్తి కీలు బొమ్మనుతయారు చేసి, రంగులువేసి, ఆడించి, పాటపాడి, వాద్య సంగీతంలో ప్రావీణ్యత సంపాదించిన వారే. బెయిర్డు 12 నాడ్యాలను వాయించగలడు. ఏషియన్ పర్యటనలో ఆయన పరికార్డయన్ వాయిస్తారు. తతిమ్మా వారుళాగ్జాఫోనులు, గిటార్లు, డ్రమ్ములు, తప్పెట్లు, తాళాలు, వాయిస్తారు. ఒక జాజ్ బృంద సంగీతంలో "స్లగర్ ఆన్" తో సహా వారు ఇతర వాద్యాలు వాయిస్తారు. "స్లగర్" (కీలుబొమ్మ) సిగరెట్ పీలుస్తూ చిన్న పియానో వాయిస్తుంది.

పురాతన అమెరికన్ కీలు బొమ్మలాట కళకు స్లగర్ ఒక తార్కాణం అనేక నూతన విజ్ఞాన విశేషాలు, యాంత్రికం పరికరాలు ప్లాస్టిక్ పదార్థాలతో కీలు బొమ్మలు తయారుచేసి, మానవ చేష్టలన్నింటిని వాటిచేత చేయిస్తున్నాం. దేవీజోన్స్ లాకర్‌లో సముద్ర గర్భంలో జరిగే ఒక సంగీత నృత్యరూపకాన్ని కూడా ప్రదర్శిస్తున్నాం."

బెయిర్డు ప్రదర్శనలు ఆబాల గోపాలానికి ఆహ్లాదం చేకూరుస్తుంటవి ప్రతిరోజూ బెయిర్డును పెద్దలు, పిన్నలు ఎన్నో జాబులు వ్రాస్తుంటారు. ప్రజలకువిద్యను బోధించే లక్ష్యంతో బెయిర్డు కొన్ని కీలుబొమ్మలాటలను చలనచిత్రాలుగా కూడా రూపొందిస్తుంటారు బెలిఫోన్ మొదలుకొని కాస్మిక్ కిరణాలవరకు వేర్వేరు విజ్ఞాన శాస్త్రీయ విషయాలను తెలుపుతూ ఆయన తయారు చేసిన డాక్యుమెంటరీ చిత్రాలకు బహుమతులు కూడా వచ్చినవి.

మిసెస్ బెయిర్డుతను ఈ ఆసియా పర్యటనలో ఎన్నో నూతన అనుభవాల కోసం ఎదురు చూస్తున్నానని చెప్పింది.

"ఆసియాలో అందులో ముఖ్యంగా కీలు బొమ్మలాటకు ఆటపట్టని పేర్గాంచిన భారతదేశంలో ఈకళను గురించి ఎక్కువ తెలుసుకో గలుగుదుమనుకుంటున్నాం. మా కళా సంపదను సాధ్యమైనంతవరకు అభివృద్ధి చేసుకోవాలనే అభీష్టంతో ఈ పర్యటన గావిస్తున్నాము కనుక ఎన్నో కొత్త విషయాలు తెలుసుకోగలమని ఆశిస్తున్నాము."

"మరోవిశేషంకూడా ఉంది. నేటి ఆసియా ప్రజల జీవిత విశేషాలను అమెరికన్లు మరింత సులువుగా, స్పష్టంగా అర్థంచేసుకొనేటందుకు దోహదం చేకూర్చే కొత్తవిషయాలను ఈ పర్యటనలో గ్రహించ గలుగుదుమని అనుకొంటున్నాం. ఈ విజ్ఞాన వినిమయంతోమనవివిధ జీవిత విధానాలను పరస్పరం గ్రహించ గలగటంలో తోడ్పడ గలుగుతాము" అన్నది శ్రీమతి బెయిర్డు.

సాంస్కృతిక ప్రదర్శనల కోసం అమెరికా ప్రెసిడెంటు ఏర్పాటుచేసిన కార్యక్రమం క్రింద ఆ బృందం విదేశాలలో పర్యటిస్తున్నది. హైదరాబాదు ఇండో- అమెరికన్ అసోసియేషను ఆధ్వర్యాన 1962 జనవరి 7,8,9 తేదీలలో హైదరాబాదులోనూ, కేరళ ఇండో- అమెరికన్ అసోసియేషను ఆధ్వర్యాన జనవరి 12 వతేదీన కొచ్చిన్, జనవరి 13 కొట్టాయంజనవరి 15,16 తేదీలలో తిరువనంతపురంలో బెయిర్డు దంపతులు ప్రదర్శనలు జరుపుతారు.

.....

పాఠాలునేర్పే ఎలెక్ట్రానిక్ యంత్రము

లండన్, డిసెం 24

విద్యాబోధనకు ఉపయోగపడే ఎలెక్ట్రానిక్ యంత్రము నొకదానిని బ్రిటన్‌లోని ఎలెక్ట్రానిక్ సంస్థలలో ఒకటి తయారుచేసినది. ఎడింబరో పాఠశాలల్లో ఈ యంత్రమును ఉపయోగించి చూస్తారు. ఎడింబరో కార్పొరేషన్ విద్యాశాఖ డైరెక్టరు సహకారంతో యీ యంత్రములో ప్రయోగాలు జరుపుతారు.

యంత్రం నల్లటిపెట్టె మాదిరిగా ఉంటుంది. కిటికీలూ, బొత్తాములూ ఉంటవి. సాగితమీద రాసిన పాఠములు యంత్రములో ఉంటవి. ఒక్కొక్క పాఠంలో కొంత అయిన తరువాత విద్యార్థి పరిజ్ఞానమును పరీక్షించే ప్రశ్నలుకూడా ఉంటవి యంత్రములో.

ఒక పద్ధతి ప్రకారం ఒకే ఒక ప్రశ్నకు అయిదు జవాబులుంటవి. అయిదు బొత్తాములలో ఏదో ఒకదానిని విద్యార్థి నొక్కుతాడు. విద్యార్థి తెలివిగల వాడైనదీ మామూలువిద్యార్థి అయినదీ ఇంకా కొన్ని వివరములు విద్యార్థికి చెప్పవలసినదీ తెలుస్తుంది యంత్రానికి. తదనుగుణంగా పాఠమునూ ప్రశ్నలనూ ఇస్తుందియంత్రము.

అతి తెలివిగలవాడు కానివిద్యార్థి కోసం అదే పాఠమునకు సంబంధించిన పూర్వ విజ్ఞానమును అందజేస్తుంది. ప్రశ్నలు - జవాబుల పద్ధతిలో విద్యార్థిలో అభివృద్ధిస్థాయి వ్యక్తమయ్యే వరకూఇదే సరళిని విద్యాబోధన జరుగుతుంది.

ఒకేస్థాయి విద్యార్థులు శాఖరతమ తేడాలుండే విద్యార్థుల విద్యాబోధనకు ఈ యంత్రం బాగా ఉపయోగపడుతుంది.

శ్రీశైల బీద యాత్రికుల సమస్య

ముఖ్యమంత్రికి, దేవాదాయ మంత్రికి నివేదిక

హైదరాబాద్, డిసెం 24

శ్రీశైల క్షేత్రంలో సౌకర్యాలను గురించి ఆంధ్ర ముఖ్యమంత్రికీ, దేవాదాయ మంత్రికీ యీ దిగువ వినతి పత్రం సమర్పించబడింది:

"ఆంధ్రరాష్ట్ర గవర్నరు, వారి సతీసుజీ పోయిన నెల శ్రీశైలమునకు వెళ్ళినప్పుడు దేవాలయ సత్రములో దిగిన యాత్రికుల కష్టములను, వంటగది నుండి పాయిఖానాకు వెళ్ళవలసిన బాబ్బంది, ఆస్పత్రిలో మందులు లేకుండుటయు, దేవాలయ క్యాంటీను నందు పాత్రలు శుద్ధిలేక పరిశుభ్రత లేక చేయుచుండు వంటలను,అంతయు మురికితో కల్మషంగా వుండుటయు చూచి చాల విషాదపడి దేవాలయ అధికారులను దండించినారు. ఈ విషయమంతయు పత్రికలలో ప్రకటించబడినది. గవర్నరుగారు వచ్చి నప్పుడే జిల్లాలోనే, శ్రీశైలం యితర సమయంబులో యింకెట్టి దుస్థితిలో నుండునో, యాత్రికుల కష్టములెట్లుండునో నులభముగా గ్రహించవచ్చును. బీద యాత్రికులు పుచితముగాయుండుటకు నిలువ నీడ లేదు. గోసాయిలకు, సాధువులకు పట్టెడన్నముగాని, బిచ్చముగాని పెట్టువారు లేరు. బన్సులపై తనిఖీలేక బన్సు కండక్టర్లు పైర్లనే అమ్ముకున్నారు. యాత్రికులు త్రాగుటకు నీళ్లులేక చాలా కష్టపడుచున్నారు. నీళ్లులేక అసలు గవర్నరుగారే బాధ పడినారు. కాటేజీలు కట్టడములు, దేవాలయ సత్రములు కట్టించుచున్నారేగాని, సరియైన ఎస్టిమేట్లు, ప్లానులు పెద్ద ఇంజనీర్లు చూచినట్లు కనపడదు. ఇంతవరకు కట్టిన కట్టడములకు ఎంత ఖర్చు అయినది ఒక రిపోర్టుగూడా ప్రచురింపలేదు. కట్టడముల ప్లానులు, ఎస్టిమేట్లను, కట్టిన కట్టడములకు పెద్ద ఇంజనీర్లచే తనిఖీ చేసినట్లు లేదు. దేవాలయం ఇంజనీరు, అధికారులు తమ యిష్టము వచ్చినట్లు ధనము లెక్కలేక ఖర్చు చేస్తున్నారు. "లీలను గుడి మింగువానికి లింగమెంత" అన్నట్లు ధనమును పాడు చేస్తున్నారు. అయితే బీద యాత్రికులు యుండుటకు షెడ్లు వేయలేదు. క్యాంటీనుకు రు. 30,000 ఖర్చు చేసినారట. ఇక్కడ ధనవంతులకేగాని, బీదలకు అందుబాటులో లేదు. బీద యాత్రికుల కష్టములు శ్రీ మల్లికార్జున స్వామికే తెలుసు. మాంసాహారము; మద్యపానము, వ్యభిచారము నిరాటంకముగా దేవాలయం దగ్గిరనే సాగుచున్నవి. ఈ పవిత్ర క్షేత్రము దుర్నీతికి, పట్టణ దురాచారములకు భ్రష్టుపట్టి పాడగుచుండుట చూచి యాత్రికులు కన్నీరు కార్చుచు దేవాలయ మంత్రి శ్రీ కల్లూరి చంద్రమౌళి గారికి యీ విజ్ఞాపన పత్రమును పంపుతున్నాము. తక్షణమే క్షేత్రమునకు సంబంధించిన విషయములన్ని పరిశీలించి, క్షేత్రము ఇకనైనను పాడు కాకుండా పుణ్య క్షేత్రముగా, తపోభూమిగా యుండుటకు సరియైన కట్టుదిట్టములు చేయుటకు ఒక కమిటీని ఏర్పరచవలెనని చేతులుజోడించి వేడుకొనుచున్నాము.

కమీషనరుగారు ఎక్కడ చూచినా శ్రీశైలాభివృద్ధి విషయమై గంటలకొద్ది మాట్లాడుతారుగాని, గవర్నరుగారు ప్రత్యక్షముగా చూచిన దోషములను, లోపములను కమీషనరు చూడకుండుట చాలా ఆశ్చర్యము. విషాదమును కనిగించుచున్నవి. ముఖ్యమంత్రి సంజీవయ్యగారు మా విన్నపములను ఆలకించి, తక్షణమే ఒక కమిటీని ఏర్పాటు చేసి, అన్నియు పరిశీలన చేయించి, కట్టుదిట్టములను చేసి శ్రీశైల క్షేత్రము యొక్క పవిత్రాన్ని కాపాడవలెనని వేడుకొంటున్నాము. రాబోవు శివరాత్రి సమయమునకైనా బీద యాత్రికులకు పుచితముగా యుండుటకు పెద్ద షెడ్లు వేయించవలయుననియు మరియు ఆంధ్ర పత్రిక సంపాదకులైన శ్రీ శంభుప్రసాదుగారు సేకరించిన నిధి బీద యాత్రికుల వసతి కోసం షెడ్డులు కట్టించుటకు పుపయోగించవలెనని వేడుకొనుచున్నాము. ఇప్పుడు శ్రీశైలములో వుండు అన్ని విషయాలు బాగా పరిశీలించుటకు తక్షణమే అనుభవముగల దక్షులను నిర్భయముగా, నిర్దాక్షిణ్యముగా విచారించి రిపోర్టు గవర్నమెంటుకు పంపుటకు యేర్పాటు చేయవలెను."

మహాభారత యుద్ధము - కొన్ని సంఖ్యావివరములు

మహాభారత యుద్ధములో 18 అక్షోహిణులు పాల్గొన్నవి. పదకొండు అక్షోహిణులు కౌరవులవి. ఏడు అక్షోహిణులు పాండవులవి.

ఒక అక్షోహిణిలో:-

21870 రథములు, 21870 ఏనుగులు, 65610 గుర్రములు, 1,09,350 కాల్బలముండు ఇట్లు:-

కౌరవ సైన్యబలము యోధులు గాక:-

21,870 × 11 - 2,40,570 రథములు
21 870 × 11 - 2 40,570 ఏనుగులు
65 610 × 11 - 7 21 716 గుర్రములు
109,850 × 11 - 12,02,850 కాల్బలము

పాండవ సైన్యము-

21,870 × 7 - 1,53,090 రథములు
21,870 × 7 - 1,53 090 ఏనుగులు
65,610 × 7 - 4 55 270 గుర్రములు
1,09,35 × 7 - 7,65,450 కాల్బలము.

మొత్తము-

3,93,660 రథములు
3,93,660 ఏనుగులు
11,78 080 గుర్రములు
19 68 300 కాల్బలము.

మహాభారతములో 18 పర్వములు గలవు. "పర్వ" మనగా చెరుకు గడలోని గనువు. ఒక చెరుకు గడలో 18 గనువు లుండును. ఈ 18 గనువులు, మొదటినుండి చివరకు కమ్మని, తియ్యని రసముతో కూడియుండును- భారతములోని ప్రతి పర్వము, చదువుటకు కమ్మగా, తియ్యగా, ఆనందకరముగా నుండుటచే ఈ ప్రకరణములకు పర్వమని పేర్కొనబడినవి. ఆ కారణమువనే మనవారు "చదివిన భారతమే చదువవలయును తినగారెలే తినవలయును" ని అన్నారు.

మహాభారత యుద్ధము 18 దినములే జరిగినది. ఈ 18 దినములే యుద్ధాంతము మిగిలియున్న కౌరవ సేన- 200 రథములు, 100 ఏనుగులు, 500 గుర్రములు, 3000 పదాతులు. రెండు ఘడియలలో ఈ సైన్యమంతయు నశించినది. యోధులలో మిగిలినవారు:-

1. దుర్యోధనుడు, 2. సుదర్శనుడు 3. కృపుడు 4. అశ్వద్ధామ 5. కృతవర్మ 6 సుశర్మ 7. శకుని 8. ఉలూకుడు (శకుని కుమారుడు).

భీమార్జున సహదేవులు, సుదర్శనుని, సుశర్మ, శకుని, ఉలూకుని చంపిరి. పోగా మిగిలినవారు- .. దుర్యోధనుడు, 2. కృపుడు, 3. కృతవర్మ 4. అశ్వద్ధామ- సంజయుడు చివరకు సేనలో తీసికొనబడెను.

యుద్ధాంతమున పాండవులకడ మిగిలిన సైనికబలము:- 2000 రథములు, 700 ఏనుగులు, 500 గుర్రములు, 10 వేల కాల్బలము-

మహాభారతయుద్ధములో మనము, మహారథ, సమరథ పేర్లను వింటాము. మహారథుడనగా పదకొండు వేల విలుకాండ్రతో తనను, తన సారథిని, గుర్రములను కాపాడుకొనుచు పోరాడెడు యోధుడు. సమరథుడనగా, ఒక విలుకానితో సరిగా నిలిచి పోరెడు యోధుడు.

శ్రీమద్భగవద్గీతలో 18 అధ్యాయములు, 702 శ్లోకములు కలవు.

మహాభారతయుద్ధము, కలియుగారంభమునకు 88 [?[సంవత్సరములు జరిగినట్లు తెలియుచున్నది. అనగా కలియుగము ఆరంభమై 5061 సంవత్సరములగుటచే ఈ యుద్ధము 5099 సంవత్సరములకు పూర్వము జరిగినది. అనగా హూణశకమునకు [5099-1961] -3138 సంవత్సరముల పూర్వము జరిగినట్లు తెలియుచున్నది.

కూర్పు: శ్రీ కె. రాములు

.....

గాజునారబు

న్యూఢిల్లీ, డిసెం 24

గాజునార (ఫైబర్)ల నుంచి తయారయిన వస్త్రాలు చాల బలంగా ఉండడంచేత "ప్లాస్టిక్ పరిశ్రమకు గాజునారలు వెన్నెముకలు" ఉన్నవని అమెరికాలో ప్రముఖ జవులి సంస్థ హెచ్. గోల్డుస్మిత్ అండ్ కంపెనీవారు వెల్లడించారు.

గాజునారల ఉపయోగం పలవ ప్లాస్టిక్‌ల ఉపయోగం 300 శాతం పెరిగిందని ఆ కంపెనీవారు అన్నారు. గాజు నారలనూ, ప్లాస్టిక్కులనూ ఏకం చేసినప్పుడు తయారయిన పదార్థం ఉక్కుకంటేకూడా ఎక్కువ బలంగా ఉందనీ తుప్పు పట్టేటందుకు అవకాశమేలేదని నిరూపింపబడినది.

గాజువస్త్రాల బరువు చదరపు గజానికి ఒక ఔన్సు మొదలు రెండు పౌన్లవరకూ ఉన్నదని ఆ కంపెనీవారు చెప్పారు.

.....

న్యూఢిల్లీలోని ఇండియన్ ఏర్ లైన్స్ కార్పొరేషన్ డిప్యూటీ కంట్రోలర్ శ్రీ ఎం. వి. రావు ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫైనాన్షియల్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్‌గా నియమింపబడ్డారు.

లేఖావళి

చేర్యాల; నర్మెట సర్కిల్‌లోని ఉపాధ్యాయుల అగచాట్లు

అయ్యా!

మేము ప్రభుత్వము నిర్ణయించిన బేసిక్ ట్రైనింగ్ స్కూళ్ళలో కష్టనష్టాలకు ఓర్చుకొని, సామాన్యమైన 30 రూపాయల వేతనముపై ట్రైనింగ్ పొందితిమి. మాయొక్క ఉపాధ్యాయ వృత్తికొరకు ఆఫీసుల వెంబడి తిరిగి తిరిగి తుట్టతుదకు మమ్ములను ట్రైనింగ్ సీట్లలో మా జిల్లా శాఖాధికారి ఆగస్టు 1961 సం॥ 1వ తేదీన అపాయింటు చేసినారు. విద్యాశాఖాధికారి ఆజ్ఞానుసారము మేము ఆయా గ్రామాలయందు జాయిన్ అయితిమి. (మా బ్రతుకు కొండను త్రవ్వి ఎలుకను పట్టినట్లు ఉన్నది).

ఆగస్టు నుండి యింతవరకు అనగా 5 మాసములు మాకు వేతనములు దొరకలేదు. గ్రామములయందు మా బాధ అగచాట్లు పడుతు యింతవరకు పని చేయుచున్నాము. మా సర్కిల్ అధికారి వద్దకు పోయి మా జీతాల గురించి అడిగితే ఇంతవరకు రాలేదని సమాధానంతో యింత వరకు శరీరములోని తుది ప్రాణాలతో బ్రతుకలేని బడిపంతుళ్ళ జీవితాలు సాగించుకొంటు బ్రతుకుచున్నాము.

మాయొక్క యీ చిన్న విన్నపములను అధికారులు మరియు రాష్ట్ర ఉపాధ్యాయ సంఘమువారు దృష్టికి తెచ్చుకొని మా కష్టజీవితాలను నిప్పులమీద నీరు చల్లినట్లు చేస్తారని ఆశించుచున్నాము.

ఇట్లు

చేర్యాల, నర్మెట ట్రైనింగ్ సీట్లలోవున్న ఉపాధ్యాయులు.

2 వ వారము

వీనస్ పిక్చర్స్

పెళ్ళికానుక

(తెలుగు)

తా: నాగేశ్వరరావు, బి. సరోజాదేవి, రేలంగి, గుమ్మడి, జగ్గయ్య, కృష్ణకుమారి, గిరిజ.

దర్శకత్వం: శ్రీధర్

రాజేశ్వర్ - సికింద్రాబాద్

ఆటలు: 2-30, 6-00, 9-30.

—నవయుగ విడుదల.

11 వ సంయుక్త వారం!

ఇంపైన సంగీతము, ఉత్తమకథావస్తువు

రాజశ్రీ వారి

శభాష్ రాజా

దర్శకుడు: రామకృష్ణ

తా: నాగేశ్వరరావు, కాంతారావు, రేలంగి, రాజసులోచన, దేవిక.

అశోక్ హైదరాబాద్

ఆటలు: 3-00, 6-15, 9-30

శ్రీరాజరాజేశ్వరీ పిక్చర్స్ విడుదల

4 వ సంయుక్త వారము

శేఖర్ ఫిలిమ్స్

చిన్నన్న శపథం

(తెలుగు)

దర్శకత్వం: టి. ప్రకాశరావు.

తా: బి. సరోజాదేవి, జెమినిగణేశన్, నంబియార్.

రీగల్ ఖైరతాబాద్ — రాజరాజేశ్వరి వరంగల్

ఆటలు: 2-30, 6-00, 9-30. —అన్నపూర్ణా పిక్చర్స్ విడుదల.

6 వ ఆఖరు వారము

రఘురామ్ ఫిలిమ్సు:

తండ్రులు కొడుకులు

నిర్మాత-దర్శకుడు: హేమాంబరధరరావు

తా: కృష్ణకుమారి, కాంతారావు, పద్మనాభన్, గుమ్మడి, చలం, ప్రభాకరరెడ్డి (హైద్రాబాద్), నూతన నటి "శారద"

దీపక్- హైద్రాబాద్

ఆటలు: 6-15 మరియు 9.30.

మరియు భారత్- కరీంనగర్ — శ్రీప్రభాత్- నిజామాబాద్

—వాడి ఫిలిమ్స్ డిస్ట్రిబ్యూటర్స్ విడుదల.

6 వ సంయుక్త వారం

న్యూ ప్రేసియస్ పిక్చర్స్

జిందగీకా ఖాబ్

తారాగణం: మీనాకుమారి, రాజేందర్ కుమార్, జయంత్, ఆగా, నాజ్, ప్రతిమాదేవి, జీవన్‌కళ.

లిబర్టీ బషీర్‌బాగ్ — ప్రకాష్ మంగల్‌హాట్ — మనోహర్ సికింద్రాబాద్

ఆటలు: 3-30, 6-30, 9-30.

ప్రకాష్‌లో 29 నుండి ఏ. వి. ఎమ్. "ఛాయ"

—శ్రీ బాలాజీ పిక్చర్స్ విడుదల.

10 వ సంయుక్త వారం!

వినోదమయ చిత్రం

హైదరాబాద్ మూవీస్ వారి

పెళ్ళికానిపిల్లలు

దర్శకత్వం: సీయస్‌రావు

సాగర్- హైదరాబాద్ చిత్రా- సికింద్రాబాద్

ఆటలు: 2-30, 6-00, 9-30

మరియు రాధాకృష్ణ— మహబూబ్‌నగర్

—రామకృష్ణా పిక్చర్సు విడుదల.

ఆకాశవాణి

హైదరాబాదు ఎ

మంగళవారం డిసెంబర్ 26

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాత్ అండర్ తిరుప్పావై, 6.35 భక్తి సంగీతం, (విజయవాడనుండి కిలే), 6-45 కార్యక్రమ వివరణ 7-00 తె-వా, 7-15 సంగీత శిక్షణ, 7-30 విజయవాడవలె 8-00 ఆం-వా. 8 15 హిం-వా, 8-30 దేవేందర్ ముద్రేశ్వర్ వేణువు 8-45 ప్రసార సమాప్తి.

మ॥ 11.40 ఉన్నత పాఠశాలలకు ప్రశ్నావళి రుచిరాటిక, 12-10 ఉన్నత పాఠశాలలకు (ఉర్దూ) 12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 ఉమాశశి బృందం: భజన్, 1-15 అంబాదాస్ ఆప్టే: ఖయాల్ 1-30 వాద్యగోష్ఠి: నిలయ విద్వాంసులు, 1-50 తె-వా 2-00 హైదరాబాదు బి వలె, 2-10 ఉ-వా, 2-30 హైదరాబాదు బి వలె, 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 సాహిత్య నందిని ఉత్తరరామచరితము సప్తమాంకం ప్రసంగము, ఆర్. ఎస్. సుదర్శనాచార్యులు, 6-30 నగరవాణి 7-00 తె-వా, 7-15 మరాటీ శ్రోతలకు 7-30 సుగమ్ సంగీత్ 7-45 "రేడియో వార్తా వాహిని" 8-00 విరామ సంగీతం. 8-00 ప్రసంగము [ఉర్దూ] 8-10 విరామసంగీతం, 8-15 శ్రోతలఉత్తరాలకు జవాబులు, 8-25 విరామసంగీతం, 8-30 హైదరాబాద్ బి వలె, 9-00 ఆం-వా. 9-15 ఉ-వా, 9-30 హైదరాబాదు బి వలె, 11-00 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

హైదరాబాద్-బి

49.02 మీ (6120 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె, 7-45 ప్రసార సమాప్తి.

8-00 హైదరాబాద్ ఎ వలె, 8-45 ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

మ॥ 11-40 హైదరాబాద్ ఎ వలె, 12-10 యు. కృష్ణమూర్తి: వయొలిన్ 12-30 హైదరాబాద్ ఎ వలె, 2-00 కర్నాటక రంగాచారి, 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6.00 హైదరాబాద్ ఎ వలె, 6-30 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థులకార్యక్రమం, 7-45 సంగీతోత్సవము, (మద్రాస్ నుండి కిలే), 9-00 ఆం-వా 9-15 కర్నాటక రంగాచారి, 9-30 సంగీతోత్సవము, [మద్రాస్ నుండి కిలే], 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357. 1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం, 6-35 భక్తిరంజని, 6-55 ప్రసార తరంగిణి, 7-00 తె-వా, 7-15 సంగీత శిక్షణ, 7-30 ఎన్ సిహెచ్. కృష్ణమాచార్యులు వయొలిన్, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8.30 పత్రికా సమాప్తి.

మ॥ 11-30 రాష్ట్రగానము. 11-40 ఉన్నత పాఠశాలలకు, 12-10 లలిత సంగీతం: 2-30 కార్మికులకార్యక్రమం, 1-00 పేరంటం స్త్రీల కార్యక్రమం, 1-30 ఘంటసాల వెంకటేశ్వరరావు, 1-50 తె. వా, 2-00 ప్రసార సమాప్తి

సా॥ 6-00 స్థానికప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 సాహిత్య నందిని, 6-30 గ్రామస్థులకార్యక్రమం 7-00 తె-వా, 7-15 గ్రామస్థులకార్యక్రమము, 7-45 సంగీతోత్సవము, 9-00 ఆం-వా, 9-15 రేడియో వార్తావాహిని, 9-30 సంగీతోత్సవం, 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.



భారత జాతీయ పోటీలు

బాస్కెటు-బాల్

పన్నెండవ అఖిల భారత జాతీయ బాస్కెట్-బాల్ పోటీలు సికింద్రాబాద్ పోలీసు మైదానంలో ఈనెల 17వ తేదీన ప్రారంభమై, 22వ తేదీన పరిసమాప్తి అయింది. ఈ పోటీలకు సైనికదళాల బ్రిగేడియర్ శ్రీ హూలిక్ ప్రారంభోత్సవం చేశారు. పురుషులు, స్త్రీలు, బాలుర పోటీలు అన్నియూ లీగ్, నాక్-అవుట్ పద్ధతిలోనే జరిగినవి. పురుషుల పోటీలలో సైనికదళాల జట్టు విజయం గాంచింది. ఇది వారికి వరుసగా అయిదవసారి. స్త్రీలపోటీలలో పశ్చిమ బెంగాల్ జట్టు గెలిచింది, బాలుర పోటీలలో మహారాష్ట్ర జట్టు విజయం గాంచింది.

ఈ పోటీలలో పాల్గొన్నజట్ల సన్నిధిని, వివిధ మండలాలుగా భాగించి, లీగ్ పోటీలు జరిపారు. "లీగ్" పోటీలలో జయాపజయాల పాయింట్లనుబట్టి నాక్-అవుట్‌లో ఆడుటకుగాను ఎన్నిక చేయడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ జట్లన్నియూ "లీగ్" పోటీలలో మనవిజయం సాధించి "నాక్-అవుట్" పోటీలలో పాల్గొనుటకుగాను అర్హత సంపాదించినవి. లీగ్ పోటీలలో ఆంధ్రప్రదేశ్ పురుషుల జట్టు పశ్చిమ బెంగాల్, బీహార్, ఢిల్లీ జట్లను ఓడించగా, స్త్రీలజట్టు మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్ జట్లను ఓడించి మైసూరు జట్టుతో ఓడిపోవడం జరిగింది. బాలురపోటీలలో ఆంధ్రప్రదేశ్ జట్టు పంజాబ్, రాజస్థాన్, మహారాష్ట్ర జట్లను ఓడించింది. పురుషుల పోటీలలో ఆంధ్ర ప్రదేశ్ జట్టులో శ్రీయుతులు రాధాకృష్ణ, గోవర్ధనలు, స్త్రీలజట్టులో మెక్సిన్, బదేరేలు, బాలురజట్టులో శ్రీయుతులు సోమయ్య రమణరావులు బాగా ఆడారు.

లీగ్ పోటీలలో మహారాష్ట్ర పురుషుల జట్టు, గుజరాత్‌ను 201-55 పాయింట్లతో ఓడించి భారత బాస్కెట్-బాల్ చరిత్రలో నూతన అధ్యాయాన్ని నెలకొల్పింది. 1958లో మద్రాసులో జరిగిన జాతీయ పోటీలలో సైనిక దళాలజట్టు ఒరిస్సా జట్టుపై 165 పాయింట్లు సాధించ గల్గింది. సైనిక దళాలజట్టుకు, మద్రాసు జట్టు గట్టిపోటీని యిచ్చి రక్తి కట్టించింది. పోటీల అన్నింటిలోనూ యీ పోటీ ఒక్కటిమాత్రమే అద్భుతంగా ఉందని చెప్పవచ్చును.

పురుషుల అంతిమ పోటీలో సైనిక దళాల జట్టు, మైసూరును 76-51 పాయింట్లతో ఓడించింది. సైనిక దళం జట్టులోని శ్రీయుతులు రుషిరామ్, సరబ్‌జిత్ సింగ్, సురేందర్ కుమార్ పటిష్ఠతతో ఆడారు మైసూరుజట్టులో శ్రీ నరసింహరాజ్ ఒక్కరే కష్టపడి ఆడవలసి వచ్చింది. మైసూరు జట్టు చాలా బంతులను విసిరారు కాని ఫలించలేదు. ఆంధ్రప్రదేశ్ జట్టు పాదాంతిమ పోటీలో పంజాబ్‌ను 77-48 పాయింట్లతో ఓడించి, అర్ధాంతిమ పోటీలో సైనిక దళాల జట్టు చేతిలో 51-73 పాయింట్లతో ఓడిపోవడము జరిగింది. ఆంధ్ర జట్టులో భారత ఆటగాడయిన శ్రీ శ్యామ్ లక్‌ను ఎన్నిక చేసుకొనక పోవడము శోచనీయం. పూర్వాంధ్ర హైదరాబాద్ సంఘాల నిష్పత్తి ప్రకారము ఎన్నికయిన పూర్వాంధ్ర ఆటగాళ్ళకు సరిఅయినఅవకాశంఇచ్చి, వారిప్రావీణ్యాన్ని తెలుసుకొనక పోవడము విచారకరం. ఆంధ్ర ప్రదేశ్ జట్టులో శ్రీ రాధాకృష్ణ ఒక్కరే ప్రతిభతో ఆడారు.

ఆంధ్ర ప్రదేశ్ బాలురజట్టు విజయం చెబట్టే అవకాశాన్ని అదృష్ట దేవత తన్నివేసింది. అర్ధాంతిమ పోటీలో ఆంధ్రబాలుర జట్టు మద్రాసును 78-46 పాయింట్లతో ఓడించి అంతిమ పోటీలో మహారాష్ట్ర జట్టుతో పోటీ చేయవలసి వచ్చింది. "లీగ్" పోటీలలో మహారాష్ట్ర జట్టును 72-64 పాయింట్లతో ఓడించి, "నాక్-అవుట్" అంతిమపోటీలో మూడు పాయింట్ల తేడాతో ఓడిపోయింది. మొదటి నుండియూ మహారాష్ట్ర జట్టు పైచేయిగానే వుంది. చివరికుణాలలో ఆంధ్ర ప్రదేశ్ జట్టుకు ఓటమి జరుగుతున్నదని గ్రహించి శ్రీ సోమయ్య విజృంభించి ఆడి వరుసగా ఆరు బాస్కెట్‌లను వేశాడు. చివరి నిపాలలో ఒక్క పాయింటు తేడాకు తేగల్గాడు ఆంధ్రబాలుడు. అదృష్ట దేవత మహారాష్ట్ర జట్టును వరించింది. 64-67 పాయింట్లతో ట్రోఫీను చెబట్టారు.

ఆంధ్ర ప్రదేశ్ స్త్రీలజట్టు అర్ధాంతిమ పోటీలో నిరుటి విజేతలయిన మైసూరుజట్టు చేతిలో 23-81 పాయింట్లతో ఓడిపోయింది. ఆంధ్ర ప్రదేశ్ స్త్రీలజట్టుకు యింకా శిక్షణ అవసరం. అంతిమ పోటీలో పశ్చిమ బెంగాల్, మైసూరుజట్లు హోరా, హోరీ పోరాడినవి. చివర నిముషం వరకూ ఎవరు గెలిచేది చెప్పడం కష్టమయింది. ఆట ముగియుటకు ఒక్క నిముషమున్నదనగా పశ్చిమబెంగాల్ జట్టు ఒక్క పాయింటుతో ఆధిపత్యమువుంది. చివర నిముషంలో మైసూరుకు లభించిన తేలిక బంతులను ఉపయోగించుకొనలేకపోయింది. పశ్చిమ బెంగాల్ జట్టు 57-54 పాయింట్లతో యీ సంవత్సరం ట్రోఫీను గెలుచుకొన్నది.

బ్రిడ్జు

హైదరాబాదు ఫతేమైదానంలో జరిగిన అయిదవ అఖిలభారత బ్రిడ్జు పోటీలు కూడా పరిసమాప్తి అయింది. అందు బొంబాయి జట్టు (సరుటి విజేతలు) విజయంగాంచి "రాయిబంగారు ట్రోఫీ"ను చెబట్టింది. బీహార్ జట్టు ద్వితీయ స్థానం పొందింది. జాతీయ మాస్టర్ పైర్స్ అంతిమ పోటీలో బొంబాయి జంటయిన శ్రీయుతులు ఆర్. రూయి ఎస్. ఆర్. సేత్‌లు ఆంధ్రజంట శ్రీయుతులు ఏ. రాధాకృష్ణమూర్తి, సి. సాంబశివ రావులను ఓడించారు. విజేతలయిన బొంబాయి జట్టులో శ్రీయుతులు ఆర్. రూయి, యస్. ఆర్. సేత్, కె. కొహిలి, హెమ్. మని, శాంపస్ మరియూ పాయింట్స్ పాల్గొన్నారు.

చదరంగం

నాల్గవ అఖిలభారత జాతీయ చదరంగం పోటీలు హైదరాబాదు ఫతేమైదానంలో జరిగినవి. ప్రపంచ ఖ్యాతినొందిన శ్రీ మాన్యుల్ ఆరన్ (మద్రాసు) వచ్చి కొండు పాయింట్లు సంపాదించి భారత అగ్ర ఆటగాడయ్యారు. బొంబాయికిచెందిన శ్రీ యస్, డి. షహేల్కార్ 10/2 పాయింట్లు సంపాదించి ద్వితీయ స్థానాన్ని పొందాడు. హైదరాబాదు ఆటగాడయిన శ్రీ మహమ్మద్ హుస్సేన్, బొంబాయి ఆటగాడయిన శ్రీ ఫరూక్ అలీబు పదివదిపాయింట్లు సంపాదించి తృతీయ స్థానాన్ని పొందారు. హైదరాబాదు ఆటగాడయిన శ్రీ ఏ. ఏ. ఆల్వి, బొంబాయి ఆటగాడయిన నవాబ్ అలీబు తొమ్మిది పాయింట్లు సంపాదించి చతుర్థ స్థానాన్ని పొందారు చదరంగంలో భారత ఖ్యాతి గాంచిన ఆంధ్రి ఆటగాడు శ్రీ డి. వి. రంగారావు 8½ పాయింట్లు మాత్రమే సాధించగలిగారు.

ముష్టియుద్ధం

జబల్పూర్‌లో జరిగిన అఖిలభారత ముష్టియుద్ధం పోటీల సైనికదళం జట్టు మొత్తంమీద 48 పాయింట్లు సాధించి ఘనవిజయం పొందింది. రైల్వేజట్టు 25 పాయింట్లతో ద్వితీయ స్థానం, మైసూరు తొమ్మిది పాయింట్లతో తృతీయస్థానాన్ని ఆక్రమించినవి. ఆంధ్రజట్టుకు ఒక్క పాయింటు మాత్రమే లభించింది.

బ్యాడ్‌మింటన్

అమృత్‌సర్‌లో జరిగిన 2వ అఖిల భారత బ్యాడ్‌మింటన్ (పటిల్) పోటీలలో మహారాష్ట్రకు చెందిన భారతప్రముఖ ఆటగాడు శ్రీ నందూ నటేకర్ మూడింటిలో విజయం గాంచారు. సింగిల్స్ అంతిమ పోటీలో ఇండోనీషియా ఆటగాడయిన శ్రీ హాసాను 15-8; 15-8 పాయింట్లతో రెండు వరుస గేములు గెలుచుకున్నారు. పురుషుల డబుల్స్ పోటీలలో శ్రీయుతులు నటేకర్, డ్యురాస్‌లు ఇండోనీషియాజంటయిన శ్రీయుతులు టుటాంగ్, తెహజాలను 15-0; 15-5 పాయింట్లతో రెండు వరుస గేములతో ఓడించారు. మిక్స్‌డ్ డబుల్స్‌లో నటేకర్, కుమారి నందా కేల్కర్‌లు శ్రీ ఏ. ఐ. షేక్, కుమారి అచలా మార్నిక్ (మహారాష్ట్రులకు) 15-17; 15-7; 15-4 పాయింట్లతో 1-2 గేములతో విజయం గాంచారు. బాలుర అంతిమపోటీలో ఆంధ్రప్రదేశ్ బాలుడు జహూర్-యల్-హసన్, పంజాబ్ ఆటగాడయిన శ్రీ గుర్‌ప్రీత్ సింగ్‌ను 15-11; 15-9 పాయింట్లతో రెండు వరుస గేములతో ఓడించి ఆంధ్ర ప్రదేశ్‌కు ఘనతను తెచ్చాడు.

మద్రాసులో నిన్నటినుండి ప్రారంభమైన అఖిలభారత బాల్-బ్యాడ్‌మింటన్ పోటీలలో పాల్గొననున్న విజేతలు హైదరాబాద్ జట్టుకు శ్రీ జె. పిచ్చయ్య నాయకత్వము వహిస్తారు- ఈ జట్టులో శ్రీయుతులు అహ్మద్ హుస్సేన్, హసన్ అలీఅఖిల్, వహీద్ పాషా, ఇక్బాల్, కె. కృష్ణమూర్తి మరియు వెంకట్రాయుడు కలరు.

మూడవ క్రికెట్ టెస్టుపోటీ: వరుణదేవుని చల్లనిచూపు

ఢిల్లీలో ప్రారంభమైన ఇంగ్లండ్, భారత జట్లమధ్య జరిగిన మూడవ క్రికెట్ టెస్టుపోటీ మూడు రోజులు మాత్రమే జరిగింది. వరుణదేవునిదయ వలన మిగతా రెండురోజులు జరుగలేదు. భారత జట్టు మొదటి ఇన్నింగ్ 466 పరుగులుచేసి అందరూ ఆవుట్ అయ్యారు. ఇంగ్లండ్‌జట్టు మూడు వికెట్ల నష్టానికి 251 పరుగులు చేసింది.

భారత బాస్కెట్-బాల్ జట్టులో ఆంధ్రులు

పాకిస్తాన్‌లో జరుగనున్న క్వాడ్రాంగ్యులర్ బాస్కెట్ బాల్ పోటీలలో భారత జట్టు కూడా పాల్గొననున్నది. అందు ఇరాన్, భారత్, పాకిస్తాన్, బర్మా దేశాలు పాల్గొంటున్నవి. భారత జట్టుకు సైనిక దళానికిచెందిన గురుదయాళ్ సింగ్ నాయకత్వం వహిస్తారు. ఈ జట్టులో శ్రీయుతులు నరసింహరాజన్ (మైసూరు) ఉపనాయకులు: పర్బజిత్ సింగ్, మెహిందర్ సింగ్, సురేందర్ కుమార్ (సైనిక దళం) శ్యామ్‌లక్, డి. ఆర్. నందా (ఆంధ్రా) సి. యన్. శర్మ, బిమిర్‌షా (మహారాష్ట్ర) రాజగోపాల్ (మైసూరు) మీనాక్షి సుందరం (మద్రాసు) గురుదాస్ (పంజాబ్) ఎన్నికయినారు.

రోవర్స్‌కప్ ఫుట్-బాల్

బొంబాయిలో జరుగుచున్న రోవర్స్‌కప్ ఫుట్-బాల్ పోటీలలో ఇ-ఎం-ఇ- సెంటర్ (సికింద్రాబాద్) "జంగ్లీ" కళాకారులకు సన్మానం

సికింద్రాబాద్, డిసెం 24

"జంగ్లీ" చిత్ర నిర్మాత-దర్శకుడు శ్రీ సుబోధ్ ముఖర్జీ, అసిస్టెంట్ ప్రొడ్యూసర్ శ్రీ ప్రబోధ్ ముఖర్జీ, నటుడు షమ్మీకపూర్. నూతన నటి సయీరాబానుల సన్మానార్థం నేటి సాయంత్రం పెర్సీస్ హోటల్‌లో ప్రకాశ్ పిక్చర్స్ (డిస్ట్రిబ్యూటర్లు, వారు అల్పాహార విందు జరిపారు. ప్రకాశ్ పిక్చర్స్ ప్రొప్రయిటర్ శ్రీ శ్రీచంద్ జైన్ అతిథుల నాహ్వానించారు.

ఫిలిం ఛేంబర్స్ అధ్యక్షుడు మహ్మదాలీ కర్మాలీ స్వాగతం చెబుతూ "జంగ్లీ" అనే పదాన్నిబట్టి చిత్రాన్ని ఊహించరాదనీ అది ఉత్తమ చిత్రమనీ అన్నారు శ్రీ సుబోధ్ ముఖర్జీ దంపతులకు శ్రీ ప్రబోధ్ ముఖర్జీ దంపతులకు, షమ్మీకపూర్, సయీరాబానులకు, సయీరాబాను తల్లి నసీంకు పుష్పమాలలు వేశారు. షమ్మీకపూర్, సయీరాబానులు పలువురికి ఆటోగ్రాఫ్ సంతకాలు చేశారు.

నిర్మాత శ్రీ సుబోధ్ ముఖర్జీ తాను జంగ్లీ చిత్రంద్వారా మానవ జీవితం యాంత్రికం కారాదనీ చైతన్య మవసరమనీ చెప్పదలిచానన్నారు. షమ్మీకపూర్ తను నటించిన చిత్రం బాగుంటుందనే ఆశిస్తున్నాననీ తాను "జంగ్లీ" కాదనీ తనకు షమ్మీకపూర్ అనే మంచి పేరుందనీ చమత్కరించారు. సయీరాబాను కూడా ఆంగ్లంలో ప్రసంగిస్తూ కృతజ్ఞతలందజేసింది. (మా. వి)

మెడక్ ఏటికాల్వ సర్వే

ఈ యేడాది పనిపూర్తికి నిర్ణయం

హైదరాబాద్ డిసెం 23

మైనర్ ఇరిగేషన్ సర్వే యింజనీరింగు శాఖవారు మెదక్ ఏటికాల్వ సర్వేపని ఈ యేడాది ముగించడానికి పూనుకున్నట్లు తెలుస్తున్నది. సర్వే ఎస్టిమేటు రు. 67.000కు అంచనా వేయబడినది.

ఈ సందర్భంగా, నేడు శ్రీ ఆర్-వెంకటేశ్వర రావు (ఎం. ఎల్. ఏ.). సిహెచ్-లింగయ్య తదితరులు ఒక ప్రతినిధి వర్గంగా వెళ్ళి అధికారులతో చర్చించారు కూడా.

—...

చలికి 50 ఆవుల మృతి

న్యూఢిల్లీ, డిసెంబర్, 23

బంధ్లిషేర్ గ్రామ సమీపంలోగల గోశాలలో దాదాపు 50 ఆవులు గత మూడు రోజులనుండి వీచుతున్న చలిగాడ్పు దెబ్బకు మరణించినవి.

భారత నౌకాదళం జట్టును 8-1గోలులతో ఘనవిజయం సాధించింది మొదట రెండుసార్లు "డ్రా" అయింది ఇ-ఎం-ఇ- సెంటర్ లోని శ్రీ దొరైపాల్ నాలుగు గోలులు చేశాడు. భారత ఖ్యాతి గడించిన మహమ్మడన్ స్పోర్టింగ్ (కలకత్తా) జట్టుతో ఇ ఎం.ఇ జట్టు 0-1 గోలులతో ఓడించి పాదాంతిమకు చేరుకున్నది. పాదాంతిమపోటీలో కాన్పూర్ స్పోర్టు అసోసియేషన్ జట్టును 4-1 గోలులతో సునాయాసముగా ఓడించి అర్ధాంతిమకు చేరుకున్నది. సెంట్రల్ పోలీస్ లైన్స్‌జట్టు (హైదరాబాద్) కలకత్తా ఛాంపియన్లయిన తూర్పుబెంగాల్ జట్టును 6-1 గోలులతో ఓడించి ఫుట్-బాల్ క్రీడాభిమానులను ఆశ్చర్యచకితులను గావించింది. మొదట్లోనే తూర్పుబెంగాల్ జట్టు గోల్ కీపర్ ఏ. బోస్‌కు దెబ్బ తగులుటచే వారిస్థానంలోవచ్చినవారు ఆయనలేని కొరతను తీర్చలేక పోయినారు.

(ఏ కా)

ప్రతినెలా లక్ష ఎకరాల భూమి పంపకం

రాష్ట్రంలో జరుగుతోందని నెల్లూరు జిల్లాలో ఉప ముఖ్యమంత్రి వెల్లడి

నెల్లూరు, డిసెం 23

భూమిలేని పేదలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెలా లక్ష ఎకరాలకు పైగా భూమిని ఇస్తున్నదని ఇప్పటివరకు 12 లక్షల ఎకరాల భూమిని పంపకంచేయటం జరిగిందని యిక్కడికి 15 మైళ్ళ దూరంలోఉన్న కట్టుగుడిపాలెం గ్రామంలో జరిగిన సభలో ఉప ముఖ్యమంత్రి వెల్లడించారు.

భూమి పంపకం నిమిత్తం నియమించబడిన అధికారు నిబృందం ఈ వ్యవహారాన్ని వచ్చేడిసెంబరునాటికిపూర్తి చేయగలదన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారాయన. ప్రభుత్వం తన స్వాధీనములో ఉన్న మొత్తం భూమిని పేదలకు యిచ్చి వారిని దాని యజమానులుగా చేసి సంతుష్టిని చేయాలన్న దృక్పథాన్ని అవలంబించింది. గతంలో భూముల పంపకానికి భూస్వాముల ఆటంకముండేది, అది ఈనాడు లేదు. ప్రభుత్వం భూముల పంపక కార్యక్రమాన్ని అమలు పరుస్తున్నది. రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన వ్యక్తిగత భూ గరిష్ఠపరిమితుల దృష్ట్యా జిల్లాలోని డిప్యూటీ కలెక్టర్లు పరిమితులకు సంబంధించిన పూర్తివివరాలతోపాటు మిగులు భూముల తప్పిళ్ళను కూడా తయారు చేస్తున్నారు. ఈ విధంగా తయారయిన లెక్కల ద్వారా తేలిన మిగులుభూమి పేదలకు పంచబడుతుందని ఉపముఖ్యమంత్రి శ్రీ రంగారెడ్డి వివరించారు. అందుబాటులో ఉండే భూమిని పంచటం జరిగిందని ఈ విధముగా భూములను పొందినవారు తమకు దఖలుచేసిన వానిలో వ్యవసాయోత్పత్తినిసాగించవలసిందని సభలో ఆయన యిచ్చారు. ఉపముఖ్యమంత్రి ప్రసంగించుటకు ముందు ఆయనకు శ్రీ మేనకూరు గోపాల కృష్ణారెడ్డి స్వాగతము చెబుతూ బహుకాలంగా అపరిష్కృతంగా నిలిచిఉన్న ఈ భూముల పంపకం సమస్యను త్వరితంగా పూర్తి చేయవలసిందని అభ్యర్థించారు. భూములు పంపకంద్వారా (భూముల) పట్టాలను పొందినవారికి వ్యవసాయోత్పత్తిని సాగించుటకు అవసరమయ్యే అప్పులు కిరాయికిగాని అరువుకొనుగోలు పద్ధతిపై ఆయిలు ఇంజన్‌లు మొదలయినవి లభించే అవకాశాలను కల్పించవలసిందని ఆయన విజ్ఞప్తి చేశారు.

బుచ్చిరెడ్డిపాలెంలో ఉప ముఖ్యమంత్రి పొదుపు ఉద్యమ ప్రచారం

బుచ్చిరెడ్డిపాలెం ఇన్‌స్పెక్షన్ బంగ్లా వద్ద జిల్లా కలెక్టర్ మహ్మద్ మధురల్ హక్ అధ్యక్షతన జరిగిన బంజరు భూముల పట్టాల ప్రదాన సభలో ఉపముఖ్యమంత్రి శ్రీ కొండా వెంకట రంగారెడ్డి 180 పట్టాలను భూములు లేని పేదలకు బహూకరించారు. ఈ కార్యక్రమానికి ముందు స్థానికవిద్యా సంస్థలలో చదివే 200 మంది విద్యార్థులకు రు. 5.0 విలువ కలిగిన ఒక రూపాయి సేవింగ్‌స్టాంపులను ఆయన విక్రయించారు. కావలి రెవిన్యూ డివిజనల్ ఆఫీసరు శ్రీ ఆళ్ళ పిచ్చయ్య ఉపముఖ్యమంత్రికి స్వాగతం చెబుతూ భూముల పంపకము కార్యక్రమము జయప్రదముగా నిర్వహించబడటానికి ఉపముఖ్యమంత్రి యిస్తున్న చేయూత దోహదకారిగా వుంటున్నదన్న అభిప్రాయాన్ని వ్యక్తంచేశారు. సభలో 270 రూపాయలు విలువకలిగిన బహుమతి బాండ్లు రు. 15వేలు విలువ కలిగిన చిన్న మొత్తముల పొదుపు పత్రాలు అమ్ముడు పోయినవి. కోవూరు తహసీల్దార్ శ్రీ టి. మునిరత్నం వందన సమర్పణచేశారు.

శిశు సంక్షేమానికై శిక్షణ కేంద్రం

ప్రతి రాష్ట్రంలో స్థాపించ కేంద్ర సాంఘిక సంక్షేమ బోర్డు నిర్ణయం

హైదరాబాద్, డిసెం 24

కేంద్ర సాంఘిక సంక్షేమ బోర్డు చైర్‌మెన్ శ్రీమతి దుర్గాబాయి దేశ్‌ముఖ్ ప్రతి రాష్ట్రంలో తమ బోర్డు బాల సేవికల శిక్షణ కేంద్రాన్ని పర్యవేక్షదలుస్తున్నదని తెలిపారు.

భారత శిశుసంక్షేమ సమితి ఆంధ్ర ప్రదేశ్ శాఖ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీమతి దేశ్‌ముఖ్ శిశుసంక్షేమపు అన్నిరంగాలలో శిక్షణ కోర్సుల ప్రారంభించుటకు బోర్డు ఆలోచిస్తున్నదన్నారు.

(మొదటి పేజీ తరువాయి)

1962-63 సంవత్సరానికి చెందిన సమితి బడ్జెటు అంచనాల పద్దులు మొత్తం రూ. 7.84 లక్షలు మంజూరు అయినాయి.

సమీకృత వ్యవసాయోత్పత్తి విధానము అమలుకు రూ. 86 వేలు, పశుజాతిని అభివృద్ధి చేయు పథకాలు అమలు జరుపుటకు రూ. 20 వేలు ప్రత్యేకించబడ్డాయని బ్లాక్ అభివృద్ధి శాఖాధికారి సమితి సభ్యులకు తెలిపారు. దోమల్ పల్లి, సర్వారం అన్నారెడ్డిగూడెం గ్రామాలలో ప్రారంభించబడ్డ మాధ్యాహ్నిక భోజన వసతులకు సంబంధించిన విషయాలను సమావేశంలో సభ్యులు చర్చించారు.

నారాయణపల్లి నారాయణ బ్లాక్ ప్రాంతానికిచెందిన నారాయణపల్లి, దుగిచెల్లి, యెల్లారెడ్డిగూడెం, చేగట్టు, ఇడ్లు, వట్టిమర్రి గ్రామాలలో జిల్లా పరిషత్తు ఆధ్వర్యాన ముగుగుళాల్వలు నిర్మింపచేయుటకై రూ. 1.0 వేలు మంజూరు చేశారు

—...

సెంట్రల్ రైల్వే

ప్రకటన

ఇండియన్ రైల్వేల చట్టపు 55 మరియు 66 సెక్షనుల ప్రకారం హైదరాబాద్ పార్సిల్ ఆఫీసులోని నోటీసుబోర్డుపై ప్రదర్శింపబడిన జాబితా ప్రకారం హైదరాబాద్ పార్సిల్ కార్యాలయములో వున్నట్టి, ఎవ్వరికి హక్కులేనట్టివి, ఇవ్వబడనట్టి వస్తువుల భారతాధ్యక్షుని తరఫున 21-1-1962 ఆదివారం ఉ॥ 10-00 గం. బహిరంగ వేలములో అమ్మబడును. వేలములోగల వస్తువులు, సరైన రకము, పరిమాణముగలవని చెప్పుటకు రైల్వేవారు బాధ్యత వహించరు. మరియు వేలపు వస్తువుల వేలం నుండి విరమించుటకు హక్కుగలిగియున్నారు. వేలమునకుగల వస్తువుల హైదరాబాద్ పార్సిల్ ఆఫీసులోని వేలమునకు రెండు రోజులు ముందుగా సందర్శనలలో తనిఖీ చేసుకోవచ్చును.



ఎన్నికలగుర్తు ముద్రలు, స్టైన్‌సిల్‌లు, జ్ఞాకులు, పోస్టర్లు మరియు ఇతర వస్తువులు.

నేటి రాత్రి

అద్భుతసాహస నృత్యములు, సన్నివేశములతో మిమ్ముల తన్మయులజేయు చిత్రం

చిత్రకళా సమర్పించు చిత్రాలయా వారి

విరిసిన వెన్నెల

తా: వైజయంతిమాల, జెమినీగణేశన్, తంగవేలు, లలిత, రాజు. వాసంతి నూతనతార.

దర్శకత్వం: శ్రీధర్

సంగీతం: ఎ. ఎం. రాజ

ప్రభాత్- హైదరాబాద్ ఆటలు: 2-45, 6-00, 9-30.

అలంకార్- సికింద్రాబాద్ ఆటలు 3-00, 6-15, 9-30.

మరియు రామా— వరంగల్

—విజయ విడుదల

ఆకాశవాణి

హైదరాబాదు ఎ

మంగళవారం డిసెంబర్ 26

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాత్ అండర్ తిరుప్పావై, 6 35 భక్తి సంగీతం, (విజయవాడనుండి కిలే), 6-45 కార్యక్రమ వివరణ 7-00 తె-వా, 7-15 సంగీత శిక్షణ, 7-30 విజయవాడవలె 8-00 ఆం-వా. 8 15 హిం-వా, 8-30 దేవేందర్ ముద్రేశ్వర్ వేణువు 8-45 ప్రసార సమాప్తి.

మ॥ 11.40 ఉన్నత పాఠశాలలకు ప్రశ్నావళి రుచిరాటిక, 12-10 ఉన్నత పాఠశాలలకు (ఉర్దూ) 12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 ఉమాశశి బృందం: భజన్, 1-15 అంబాదాస్ ఆప్టే: ఖయాల్ 1-30 వాద్యగోష్ఠి: నిలయ విద్వాంసులు, 1-50 తె-వా 2-00 హైదరాబాదు బి వలె, 2-10 ఉ-వా, 2-30 హైదరాబాదు బి వలె, 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 సాహిత్య నందిని ఉత్తరరామచరితము సప్తమాంకం ప్రసంగము, ఆర్. ఎస్. సుదర్శనాచార్యులు, 6-30 నగరవాణి 7-00 తె-వా, 7-15 మరాటీ శ్రోతలకు 7-30 సుగమ్ సంగీత్ 7-45 "రేడియో వార్తా వాహిని" 8-00 విరామ సంగీతం. 8-00 ప్రసంగము [ఉర్దూ] 8-10 విరామసంగీతం, 8-15 శ్రోతలఉత్తరాలకు జవాబులు, 8-25 విరామసంగీతం, 8-30 హైదరాబాద్ బి వలె, 9-00 ఆం-వా. 9-15 ఉ-వా, 9-30 హైదరాబాదు బి వలె, 11-00 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

హైదరాబాద్-బి

49.02 మీ (6120 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె, 7-45 ప్రసార సమాప్తి.

8-00 హైదరాబాద్ ఎ వలె, 8-45 ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

మ॥ 11-40 హైదరాబాద్ ఎ వలె, 12-10 యు. కృష్ణమూర్తి: వయొలిన్ 12-30 హైదరాబాద్ ఎ వలె, 2-00 కర్నాటక రంగాచారి, 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6.00 హైదరాబాద్ ఎ వలె, 6-30 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థులకార్యక్రమం, 7-45 సంగీతోత్సవము, (మద్రాస్ నుండి కిలే), 9-00 ఆం-వా 9-15 కర్నాటక